


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 81 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 14 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-

### ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో మ్యాచ్..

## గోల్ కొట్టిన రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫొటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.



## చంద్రబాబు విజన్ అంటే ఇదీ..

### విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్లాన్ అదుర్స్!

**విశ్వం వాయిస్ న్యూస్ :**

నేను ఏది ఆలోచించినా మెగాస్కేల్‌లో ఆలోచిస్తానని చంద్రబాబు కాగ్నిజెంట్ సంస్థ శంకుస్థాపన కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. నిజంగానే ఆయన ఆలోచనలు ఆ స్థాయిలో ఉంటాయని కాసేపటికి అందరికీ అర్థమయింది. విశాఖ ఎకనామిక్ రీజియన్ పేరుతో 9 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికల్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ప్రాజెక్టుల పరిశీలన చేశారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు, అధికారులతో విశాఖలో సమావేశమయ్యారు. అక్కడ విశాఖ ఎకనామిక్ రీజియన్ గురించి తన విజన్ వెల్లడించారు. వాటి అమలుకు కార్యాచరణ కూడా వివరించారు.

**విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో మొత్తం 9 జిల్లాలు**

విశాఖను కేంద్రంగా చేసుకుని చుట్టూ ఉన్న తొమ్మిది జిల్లాలను అభివృద్ధి చేసేలా ఎకనమిక్ రీజియన్ ఖరారు చేశారు. శ్రీకాకుళం,



విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఈ పరిధిలోకి వస్తాయి. ఈ జిల్లాల్లో ప్రస్తుతం 1.65 కోట్ల జనాభా ఉంటుంది. 38,000 చదరపు కి.మీ విస్తీర్ణం, మిగతా .. 2లో..

## వైన్ తయారీ కేంద్రానికి నిప్పు..

### అమెరికాలో భారత సంతతి మిలియనీర్ అరెస్టు..



**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత సంతతికి చెందిన మిలి యనీర్‌ను అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. కాలిఫోర్నియాలో ఓ వైన్ తయారుచేసే కేంద్రానికి నిప్పంటించేందుకు ప్రయత్నించడంతో పాటు పార్క్ చేసి ఉన్న కార్లను ఢీకొట్టిన నేపథ్యంలో అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికారుల వివరాల ప్రకారం.. విక్రమ్ బెరి మానసిక ఆరోగ్యానికి సంబంధించిన 'బెటర్‌లైఫ్ వెల్‌నెస్' అనే ఆన్‌లైన్ కంపెనీ వ్యవస్థాపకుడు. డిసెంబరు 8న అతడు సారాటోగాలో ఉన్న ఒక వైన్ తయారీ కేంద్రానికి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించాడు.అక్కడి సిబ్బంది అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వైన్ బాటిల్‌ను విసిరేశాడు. పారిపోతూ తన టెస్లా కారుతో పక్కన పార్క్ చేసి ఉన్న మరో రెండు కార్లను ఢీకొట్టాడు. కారులో తనని తాను లాక్ చేసుకుని మిగతా .. 2లో..

## విమానయాన విద్యానగరికి అడుగులు

**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ (విమానయాన విద్యా నగరి) ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఇటీవల జీఎంఆర్ సంస్థ అధికారులతో దిల్లీలో సమావేశమయ్యారు. ఈ నగరి అభివృద్ధిపై చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికను ఖరారు చేశారు.

**భీమిలి మండలంలోని అన్నవరంలో..**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జీఎంఆర్ సంస్థ నిర్మిస్తోంది. దీనికి సమీపంలో భీమిలి మండలంలోని అన్నవరం వద్ద విమానయాన విద్యా నగరి ఏర్పాటుకు భూములు అనువుగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ విజయనగరం మాన్సాస్ ట్రస్ట్‌కు చెందిన 130 ఎకరాల భూములున్నాయి. వాటికి ఆనుకొని ప్రభుత్వ, ప్రైవేటు భూములు అందుబాటులో ఉండడంతో ఏకంగా 500 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

**ప్రభుత్వానికి లేఖ?**

మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్, ప్రస్తుత గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సైతం విద్యా నగరి ఏర్పాటుకు మాన్సాస్ భూములను లీజు రూపంలో అప్పగించేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ రాసినట్లు సమాచారం. ఇందుకు ట్రస్ట్ ఆస్తులను పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖ ఆమోదం తెలిపినట్లు తెలిసింది.

**జీఎంఆర్ భాగస్వామ్యం..**

ఈ ప్రాజెక్టుపై జీఎంఆర్ భాగస్వామ్యంతో ప్రభుత్వం ముందుకెళ్లనుంది. దీనిపై ఈనెల 16న విజయనగరంలో తుది విడత చర్చలు జరగనున్నాయి. మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావుతో మంత్రి లోకేశ్ భేటీ కానున్నారు. చర్చల అనంతరం ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది. ఇది కార్యరూపం దాల్చితే ఈ ప్రాంతం విమానయానం, ఏరో స్పేస్, రక్షణ రంగానికి సంబంధించిన విద్య, శిక్షణకు జాతీయ హబ్‌గా మారనుంది. భోగాపురం విమానాశ్రయాన్ని ఆనుకొని విమానయాన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు యోచిస్తున్నామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు గతంలో ప్రకటించారు. 'ఇది మిగతా .. 2లో..

### చమురు ట్యాంకర్‌ను

## సీజ్ చేసిన ఇరాన్...

### సిబ్బందిలో భారతీయులు కూడా..



**విశాఖ సమాచారమ్, డిసెంబర్ 13 : -** భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తోన్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన చోటుచేసుకొంది. అందులోని సిబ్బందిలో భారతీయులు కూడా ఉన్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ నౌకలో మొత్తం 18 మంది సిబ్బంది ఉండగా.. వారిలో బంగ్లాదేశ్, శ్రీలంక వాసులు కూడా ఉన్నారని పేర్కొన్నాయి. "60 లక్షల లీటర్ల చమురును ఒక నౌకలో అక్రమంగా తరలిస్తున్నారు. అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారు" అని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా మిగతా .. 2లో..

### మహిళల్లో మౌనం

## బలహీనత కాకూడదు

### కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్

**గుంటూరు, విశ్వం వాయిస్ బ్యూరో :** మహిళల్లో మౌనం బలహీనత కాకూడదని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. లింగ సమానత్వ జాతీయ ప్రచార కార్యక్రమం నయీ చేతన 4.0 కార్యక్రమంను కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డి.ఆర్.డి.ఏ సౌజన్యంతో తుళ్ళూరులో శనివారం నిర్వహించారు. నయీ చేతన 4.0 కార్యక్రమంలో భాగంగా సి.ఆర్.డి.ఎ స్కిల్ హబ్ భవనంలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రైవేటు పాఠశాలలో జరిగిన సభను, ప్రదర్శన శాలలను మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ వివక్ష తగ్గించడం నయీ చేతన 4.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. సమాజంలో బాల్య వివాహాలు, గృహ హింస, లింగ వివక్ష వంటి రుగ్మతలు సమాజంలో జరుగుతున్నాయన్నారు. దేశంలో 4.50 లక్షల గృహ హింస కేసులు నమోదు అయ్యాయని గణాంకాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రతి ముగ్గురిలో ఒక మహిళ వివక్షతకు గురి అవుతున్నట్లు అంచనా ఉన్నప్పటికీ అన్ని కేసులు నమోదు కావడం లేదని చెప్పారు. ఇందుకు పరువు ప్రతిష్ట కోసం ఆలోచించడం కారణమని అన్నారు. అందుకే నయీ చేతన కార్యక్రమాన్ని 2021 సంవత్సరంలో మిగతా .. 2లో..




### ఇలాంటి అబ్బాయిలకు

## గుణపాఠం నేర్పించాల్సిందే..: సుప్రీంకోర్టు



**విశ్వం వాయిస్ న్యూస్ :**ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## నేను ఈ స్థాయిలో ఉండటానికి వాళ్లే కారణం : మంత్రి లోకేష్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** జీవితంలో విలువలు ఎంతో ముఖ్యమని.. వాటిని విద్యార్థులు ఆచరించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రపాలెం గ్రామంలో ఉన్న డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆయన హాజరయ్యారు. పాఠశాలను స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించారు. డాన్ బాస్కో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాపకులు, మంత్రి నారాయణ, రాజిరెడ్డి కారణమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు.



## పేరు మారిస్తే ప్రయోజనమేంటీ..?

### 'ఉపాధి హామీ పథకం'పై ప్రియాంకా గాంధీ

**విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం పై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ



మిగతా .. 2లో..

## ఇన్ సర్వీస్ వైద్యులకు డీఎన్‌బీ సీట్ల కేటాయింపు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** సర్వీసులో ఉన్న వైద్యుల కోసం (ఇన్ సర్వీస్) 2025-26 సంవత్సరానికి సంబంధించి డీఎన్‌బీ (డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డు) సీట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ల కాలపరిమితితో కూడిన పోస్ట్ ఎంబీబీఎస్ డీఎన్‌బీ కోర్సుకు సంబంధించి విజయనగరంలోని వైద్యకళాశాలకు ఆర్థోపెడిక్, నంద్యాల వైద్య కళాశాలకు ఎమర్జెన్సీ మెడిసిన్, అనకాపల్లిలో ఓబీజీ విభాగాల్లో ఒక్కో సీటు కేటాయించింది. పోస్టు ఎంబీబీఎస్ రెండేళ్ల డీఎన్‌బీ కోర్సుకు సంబంధించి రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రుల్లో అనస్థీషియా-6, ఓబీజీ-5, పిడియాట్రిక్స్-3, ఈఎన్‌టీ-2, ఆర్థోపెడిక్-5, ఫ్యామిలీ మెడిసిన్-5, రేడియాలజీ-5 సీట్లు చొప్పున మొత్తం 27 సీట్లు కేటాయించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**మెడికల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణకు ఆర్‌వో నియామకం**

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణకు సెకండరీ హెల్త్ డైరెక్టర్‌ను రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఏపీ హైకోర్టు గత నెల 11న ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా త్వరగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని సౌరభ్‌గౌర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

(మొదటిపేజీ తరువాయి)

# బలహీనత కాకూడదు

శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. సురక్షిత ఆశ్రయం కల్పించుటకు రూ.5 లక్షలతో ఆశ్రయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆశ్రయం నిర్వహణకు ఎస్.హెచ్.జి సభ్యులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. రాష్ట్రంలో రెండు వందల కేంద్రాలు మంజూరు చేశామని, వంద కేంద్రాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు, తాతలు పిల్లలలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఎక్కడ వివక్ష జరిగినా ఇటువంటి కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో 8 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిలో 80 లక్షల మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. దేశంలో 8 కోట్లు సంఘాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతి మహిళ గొంతు వింటుందన్నారు. "మీ లక్ష్యాలు కలలు ముఖ్యం" అన్నారు. గ ృహ హింస జరిగితే వెంటనే ఫొటోలతో సహా సమాచారం అందించాలని కోరారు. మద్యం మత్తులో హింస పెరుగుతుందని అన్నారు. గ ృహ హింస, లింగ వివక్ష జరిగితే 181 నంబరు కు ఫోన్ చేయాలని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే పురుషులు వివిధ ఖర్చులకు వాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం ఉన్నా లక్షల కోట్లతో పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని "మీ కాళ్ళ మీద మీరు నిడబడాలి" అని పిలుపునిచ్చారు. పథకాలను ఆదాయంగా మలచుకోవాలన్నారు. మహిళలు సమాజాన్ని ముందుకు నడిపించాలన్నారు. అప్పుల భారం తగ్గించాలి అన్నారు. స్వయం సహాయక సంఘాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని, లింగ వివక్ష మార్పుకు నారా లోకేష్ క ృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై శిక్షణ తీసుకోవాలని, శిక్షణ, మార్కెటింగ్ కు ఆదుకుంటామని చెప్పారు. మహిళలకు నిలబడే ధైర్యాన్ని - మాట్లాడే స్వరాన్ని ఇవ్వాలని ఆకాక్షించారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో రాజధాని ఉండాలని మహిళలు పోరాటం చేసిన నేల అన్నారు. కుటుంబం బాగుండాలంటే మహిళ అండగా ఉండటమే కారణం అన్నారు. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. అంతరిక్షంలోకి మహిళలు వెళుతున్నారని చెప్పారు. ప్రతీ రంగంలో మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. లింగ సమానత్వం వంట గది నుండి ప్రారంభం కావాలన్నారు. మహిళలు శారీరకంగా, మానసికంగా ధైర్యంగా, స్థైర్యంగా ఉండగలదన్నారు. లింగ సమానత్వం కోసం కొడుకులకు తెలియజేయాలని అన్నారు. మహిళా సాధికారతపై ఎన్.టి.ఆర్ అవకాశం కల్పించారని, ఆస్తిలో సమానత్వం, రాజకీయంగా మంచి అవకాశాలు ఇచ్చారన్నారు. భద్రత అవసరమని అందుకు మహిళలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడమే కాకుండా శక్తి యాప్ తీసుకువచ్చారని తెలిపారు. వన్ స్టాప్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మహిళా భద్రత, లింగ సమానత్వంపై అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 90 లక్షల మంది స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) సభ్యులు ఉన్నారన్నారు. ఎస్.హెచ్.జిల అభివ ృద్ధికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఎస్.హెచ్.జిలకు ఎటువంటి రుణాలు కావాలన్నా, వారి ఆర్థిక అభివ ృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఇంటిలోనే సమానత్వం ప్రారంభం కావాలన్నారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదన్నారు. నైపుణ్యంతో కూడిన పనులు మహిళలు చేస్తారని తెలిపారు. ప్రతి అంశంలో మహిళను గౌరవించాలనే మానసిక స్థితిని తేవాలని పేర్కొన్నారు. లింగ వివక్ష నియంత్రణకు స్వయం సహాయక సంఘాలలో చర్చించాలన్నారు. ప్రతీ మహిళ కుటుంబాన్ని బాగు చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ జెండర్ రిసోర్స్ సెంటర్ తో పాటు ట్రాన్స్ జెండర్ లకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ట్రాన్స్ జెండర్ లను కలుపుకోవాలని చెప్పారు. మహిళలకు మహిళలు ప్రోత్సహిస్తూ గొప్ప ముందడుగు వేయాలన్నారు. జెండర్ ఛాంపియన్ చలివెంద్రి సుగంధి మాట్లాడుతూ చదువుతున్న మధ్యలో వివాహం చేశారు. ఆర్థికంగా ఇబ్బందికరంగా సాగింది. స్వయం సహాయక సంఘాలలో చేరి అవగాహన పొందాను. మహిళ ద్వారా కుటుంబాన్ని తీర్చిదిద్దవచ్చని తెలుసుకున్నాను. కిరాణా దుకాణం పెట్టుకున్నాను. జీవనం సాగిస్తున్నాను. మద్యానికి అలవాటు పడిన భర్తను మార్చుకోగలిగాను. పిల్లలను మార్చుకోగలిగాను. జెండర్ ఛాంపియన్ తురకా శ్యామల మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లైంది. చదువుకోవాలనే కోరిక ఉండేది. పెళ్లి అయ్యాక చిన్న పనులు చేసుకుంటూ పిల్లలను చదివించాము. పిల్లలు ఇద్దరు పాఠశాలలో ప్రధమ స్థానంలో నిలిచారు. వారి ద్వారా పాఠశాలలో సన్మానాలు అందుకున్నాము. జెండర్ ఛాంపియన్ లను మంత్రులు సత్కరించారు. లింగ సమానత్వం కోసం అవగాహన కల్పిస్తూ లఘు నాటికను సెర్ప్ ద్వారా ప్రదర్శించారు. లింగ సమానత్వంపై అవగాహన కర దీపికను విడుదల చేశారు. సెల్ఫీ తీసుకున్నారు.సీజనల్ వ్యాధులపై అవగాహన కోసం వైద్య ఆరోగ్యశాఖ ఉచిత వైద్య శిబిరం, మిషన్ శక్తి కార్యక్రమాలపై ఐసిడిఎస్, శక్తి టీంపై జిల్లా పోలీస్ శాఖ, మహిళా కార్మికులు పని ప్రదేశాల్లో సౌకర్యాలపై జిల్లా కార్మిక శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్, గ్రామీణ యువతకు డిడియు జీకేవై 2.0 ద్వారా శిక్షణ కార్యక్రమాలపై సీడాప్-డిఆర్డిఏ, స్వయం సహాయక సంఘాల వ్యాపార ఉత్పత్తులుతో విక్రయాలు, ప్రదర్శన శాలలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాకాటి కరుణ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సెర్ప్ సంచాలకులు శివ శంకర్ ప్రసాద్, డి.ఆర్.డి.ఏ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ తయారీ కేంద్రానికి నిప్పు..

బయటకు వచ్చేందుకు విక్రమ్ నిరాకరించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు వెంటనే పెప్పర్‌బాల్, స్ప్రేలను ఉపయోగించి అతడిని అదుపులోకి తీసుకొని, ఆస్పత్రికి తరలించారు. మారణాయుధంతో దాడి చేశాడనే అభియోగాలపై విక్రమ్‌ను జైలుకి పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

ఎవరీ విక్రమ్ బెరి..?

లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ప్రకారం.. విక్రమ్ యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ అర్బానా-ఛాంపెయిన్ కళాశాలలో డిగ్రీ చేశాడు. ఆ తర్వాత ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ చదివాడు. డెలాయిట్‌లో కన్సల్టెంట్‌గా కెరీర్‌ను ప్రారంభించిన విక్రమ్.. 2016లో బెటర్‌లైఫ్ వెల్‌నెస్ కంపెనీని స్థాపించాడు. పలు సంస్థల్లో ఇన్వెస్టర్‌గా కూడా ఉన్నాడు.

# విమానయాన విద్యానగరికి అడుగులు

మంచి ప్రాజెక్ట్. జీఎంఆర్ సంస్థ చిన్న అకాడమీలు నిర్వహిస్తున్నా.. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చితే ఈ రంగంలో ఆసియాలో అతి పెద్దదిగా రికార్డు నెలకొల్పుతుంది. విమాన ఇంజిన్లు, ప్రయోగశాలలు, విద్యార్థుల వసతి గ ృహాలతో ఏవియేషన్ రంగం అభివ ృద్ధికి బాటలు పడనున్నాయి. నిరుద్యోగ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని మాజీ వింగ్ కమాండర్ శ్రీధర్ 'ఈనాడు'కు తెలిపారు.

## చమురు ట్యాంకర్‌ను

# సీజ్ చేసిన ఇరాన్..

ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా.. వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసిన సంగతి తెలిసిందే. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది.

# నెల రోజుల్లో పరిష్కరిస్తాం..

ప్లాట్లు తీసుకోవడానికి కొందరు సమ్మతించారు. కొందరు రైతులు వేచి చూస్తామని తెలిపారు. మరికొందరు తర్వాత చెబుతామన్నారు. రైతులకు కేటాయించిన వాటిలో 7,628 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉంది. వేర్వేరు కారణాలతో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం లేదు. 1,697 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎఫ్ఎస్ఐ పెంచాలని కొందరు రైతులు అడిగారు" అని నారాయణ తెలిపారు.

# పేరు మారిస్తే ప్రయోజనమేంటీ..?

స్పందించారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చడం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేంటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ చర్యలతో డబ్బు ఖర్చు తప్ప మరేమీ ఉపయోగం లేదని విమర్శించారు. వంద రోజులు ఉపాధి కల్పించి.. పల్లెప్రాంత పేదల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం కోసం ఎన్నో ఏళ్లుగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పుడు పేరు మార్చాల్సిన అవసరం ఏంటో తనకు అర్థం కావట్లేదన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చితే..దానికి సంబంధించిన అన్ని కార్యాలయాలు, వస్తువులపై ఇప్పటికే ముద్రించిన పేరు మార్చాల్సి వస్తుందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇది ఖరీదైన ప్రక్రియ అని, చాలా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. కాగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

# చంద్రబాబు విజన్ అంటే ఇదీ..

52 బిలియన్ డాలర్ల జీడీపీ, 3,170 డాలర్ల తలసరి ఆదాయం, 70 లక్షల వర్క్ ఫోర్స్ ఉంటుందని లెక్కలు వేశారు. ఏపీలో వీఈఆర్ భాగస్వామ్యం.. 31 శాతం భౌగోళిక విస్తీర్ణం, 23 శాతం జనాభా, 30 శాతం జీడీపీ ఉంటంది.

**7 గ్రోత్ డ్రైవర్ల ద్వారా అభివృద్ధి**

ఈ తొమ్మిది జిల్లాల విశాఖ ఎకనమిక్ రీజియన్ ను 7 గ్రోత్ డ్రైవర్ల ద్వారా అభివ ృద్ధి చేయాలని ప్రణాళికలు రెడీ చ్నేకున్నారు. గ్లోబల్ పోర్ట్, నెక్స్ జెన్ ఐటీ, అగ్రికల్చర్, టూరిజం, హెల్త్ కేర్ హబ్, ప్లాన్డ్ అర్బనైజేషన్-హౌసింగ్, అత్యుత్తమ మౌలిక వసతులు ఈ ఏడు గ్రోత్ డ్రైవర్లు. ఈ జిల్లాలో ప్రస్తుతం ఆరు పోర్టులు ఉంటాయి. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కాకినాడ యాంకరేజ్ పోర్టు ప్రస్తుతం ఆపరేషన్ లో ఉన్నాయి. కాకినాడ గేట్ వే, మూలపేట పోర్టులు త్వరలో అందుబాటులోకి వస్తాయి. కొత్తగా 7 రైల్వే ప్రాజెక్టులు, 9 రహదారుల ప్రాజెక్టులు, 77 కి.మీ. మేర వైజాగ్ మెట్రో రైల్ ప్లాన్ చేస్తున్నారు.

**ఆర్థికంగా బలంగా ఉండేలా పెట్టుబడుల ఆకర్షణ**

ఈ జిల్లాల్లో 12 తయారీ కేంద్రాలు, 18 వ్యవసాయ ప్రాంతాలు, వరల్డ్ క్లాస్ నర్సరీ, ఫుడ్ పార్క్స్, ఆక్వాపార్క్, 5 ఫిషింగ్ హార్బర్ల అభివ ృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. వీఈఆర్ అభివ ృద్ధికి అదనంగా 7.5 లక్షల ఇళ్లు, 10 వేల హోటల్ రూములు, 20 వరకు మెడికల్, ఐటీ, స్కిల్లింగ్ కాలేజీలు, 5,000 హాస్పటల్ బెడ్స్, పరిశ్రమలకు 50 వేల ఎకరాలు, 50 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల గిడ్డంగులు అవసరం. వీటిని క్రమంగా సమకూర్చేలా.. పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేస్తారు. పెట్టుబడుల పరంగా ఎక్కువగా ఆకర్షణీయంగా ఈ ప్రాంతం ఉంటుంది కాబట్టి .. చంద్రబాబు ఈ రీజియన్ అభివ ృద్ధికి ఓ పక్కా ప్రణాళిక సిద్ధం చేసి..సమర్థులైన వారికి బాధ్యతుల అప్పగిస్తే సులువుగా ట్రాక్ లోకి వస్తుందని నమ్ముతున్నారు.

## విద్యార్థులు బాల్యం నుంచే

# విభిన్నంగా ఆలోచించాలి

**నరసరావుపేట ఎంపీ, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు**

**మంచి స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేటలో వైభవంగా ముగిసిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ జోనల్ పోటీలు**





**నరసారావుపేట, విశ్వం వాయిస్ బ్యూరో :** విద్యార్థులంతా బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించే ద ృక్పథాన్ని అలవర్చుకోవాలని నరసరావుపేట ఎంపీ, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ జోనల్ పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రియేటివిటీ, ఇన్నోవేషన్, విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మూడు వ్యాపకాలను ఒక ఇండోర్ గేమ్, ఒక అవుట్‌డోర్ గేమ్, ఒక వ్యక్తిగత హాబీని అభివ ృద్ధి చేసుకోవాలన్నారు. ఈ మూడు వ్యాపకాలు సమతుల్యంగా పెంపొందితే, విద్యార్థులు కోరుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలుగుతారన్నారు. జీవితంలో ఎప్పుడూ సెల్ఫ్‌రెస్పెక్ట్, ఇంటిగ్రిటీ విషయంలో రాజీపడకూడదని, తల్లిదండ్రులు గర్వపడేలా మన పనులు ఉండాలని హితవు పలికారు. దేశం మీలాంటి యువతపై ఆశలు పెట్టుకుందని, మీ జీవిత కథలో మీరే హీరోలుగా మారాలని, మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో అది సాధించే వరకూ అలసట లేకుండా క ృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎప్పుడూ నవ్వుతూ, సంతోషంగా, పాజిటివ్ దృక్పథంతో జీవించాలని, ఇతరులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.

**మంచి స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు**

ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ, విద్యార్థులందరూ బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో ఎలా మెలగాలి, సమూహంతో ఎలా పనిచేయాలి అన్నది తెలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఎమోషనల్‌గా, మెంటల్‌గా ధ ృఢంగా ఉండాలని, ఓటములను తట్టుకునే మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థికి జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండాలని, ఆ లక్ష్యాన్ని సాధించే వరకు అవిశ్రాంతంగా శ్రమించాలని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో ఆసక్తి చూపాలని, సమూహ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమన్వయం పెరుగుతాయని వివరించారు.

**విజ్ఞాన్ బాల మహోత్సవ్ నరసరావుపేట జోనల్ విజేతలు**

విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా బాలబాలికలకు నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చెస్, 100 మీటర్లు, 800 మీటర్లు, 4 × 100 రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్ తదితర క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు, విలువైన నగదు బహుమతులు అందజేశారు. అండర్ 14 బాయ్స్ - 4 × 100 రిలే - లయోలా హై స్కూల్, వినుకొండ, మొదటి స్థానం, సంసిద్ధ హై స్కూల్ వినుకొండ రెండవ స్థానం అండర్ 17 బాయ్స్ - 4 × 100 రిలే - లయోలా హై స్కూల్, వినుకొండ, మొదటి స్థానం సింధు హై స్కూల్, నరసరావుపేట రెండవ స్థానం, అండర్ 14 బాలికలు సింధు హై స్కూల్ నరసరావుపేట మొదటి స్థానం సంసిద్ధ హై స్కూల్ వినుకొండ రెండో స్థానం అండర్ 17 గర్ల్స్ జడ్పీహెచ్ఎస్ ఎస్ బి పురం మొదటి స్థానం విద్యా వికాస్ హై స్కూల్ పెనుకొండ రెండో స్థానంఅండర్ 17 బాయ్స్ ఖోఖో గీతం స్కూలు, వినుకొండ మొదటి స్థానం శర్మ స్కూల్ వినుకొండ రెండో స్థానం ,అండర్ 17 గర్ల్స్ ఖోఖో, జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ కొచ్చర్ల మొదటి స్థానం, సంసుద్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నరసరావుపేట రెండో స్థానం.

**56పైగా విద్యాసంస్థల నుంచి పాల్గొన్న విద్యార్థులు**

ఈ బాల మహోత్సవ్‌లో నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని 56పైగా పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 2,000 మందికి పైగా విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు అందజేయగా, ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన డీన్లు, విభాగాధిపతులు, కోచ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్యపై

# ఎంపీ లావుతో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ కీలక భేటీ



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు లింగంగుంట అగ్రహారం భూముల రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికి అంకితమైన నాయకుడిగా మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారు. శనివారం నాడు ఆయన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవవరాయలును కలిసి, లింగంగుంట్ల అగ్రహారం భూముల రిజిస్ట్రేషన్ సమస్యపై చర్చించారు. ఈ భేటీలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులను త్వరిత గతిన తొలగించి న్యాయం చేయాలని కోరారు. లింగంగుంట్ల అగ్రహారం భూములు దశాబ్దాలుగా రైతుల ఆధీనంలో ఉన్నప్పటికీ, ఈనాం (అగ్రహారం) భూములుగా ఉండటం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. దాదాపు 1,470 ఎకరాల భూమి సంబంధించిన ఈ సమస్యపై రైతులు ఎన్నో సార్లు అధికారులు, నాయకులను ఆశ్రయించారు. జూన్‌లో ఎండోమెంట్స్ మంత్రిని కలిసి ప్రక్రియను పొడిగించాలని రైతులు కోరగా సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ సమస్యను మరింత వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఫిబ్రవరి 2026లోనే ఆయన కూటమి ప్రభుత్వంలో ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. ఇప్పుడు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో జరిగిన భేటీలో, రిజిస్ట్రేషన్ అడ్డంకులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఒత్తిడి తెచ్చారు. "స్థానికుల సమస్యలు మా ప్రాధాన్యత. భూముల రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, వారికి శాశ్వత పరిష్కారం కల్పించడమే మా లక్ష్యం" అని డాక్టర్ అరవింద బాబు భేటీ అనంతరం తెలిపారు. ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు కూడా ఈ సమస్యపై సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. పల్నాడు జిల్లా రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వంతో సమన్వయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కపిలవాయి విజయ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మందుబిళ్ల మంచిదో.. కాదో.. మీరే గుర్తించొచ్చు..

**రాజాం, విశ్వం వాయిస్ న్యూస్ :** మెడికల్‌షాప్‌నకు వెళ్లి పారాసెటమాల్ మందుబిళ్లలు ఇవ్వమని అడిగితే నచ్చినవి చేతిలో పెట్టి పంపుతారు కొందరు దుకాణదారులు. అవి నకిలీనా.. కాదా.. అన్నది ఒక్క కోడ్‌తో వాటి చరిత్రంతా తెలుసుకోవచ్చు. ఒక్క విజయనగరం జిల్లాలోనే 1,600 మందుల దుకాణాలున్నాయి. ఏటా రూ.కోట్లు విలువైన ఔషధాలు అమ్ముడవుతున్నాయి. ఔషధ నియంత్రణ అధికారుల తనిఖీల్లో నకిలీ మందులు, కాలం చెల్లిన వాటిని చాలాచోట్ల గుర్తించిన ఉదంతాలున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కొత్త విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. మందులపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించేలా ఆదేశాలు ఇవ్వడంతో దేశంలో ప్రముఖ ఫార్మా కంపెనీలన్నీ ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. మందుల స్ట్రిప్‌లపై క్యూఆర్ కోడ్‌లు ముద్రిస్తున్నాయి.



మందుల స్ట్రిప్‌లపై క్యూఆర్ కోడ్

రూ.100 ఆపై ఉన్న వాటిపై..

ఔషధాలు ప్యాక్ చేసే సీసాలు, ట్యూబ్‌లపైనా కోడ్ ముద్రించేలా చర్యలు తీసుకున్నారు. రూ.100 కంటే ఎక్కువ విలువైన వాటిపై క్యూఆర్ కోడ్ ఉంటోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రఖ్యాత కంపెనీలు ఈ వివరాలు ముద్రిస్తుండగా.. విడతల వారీగా మిగిలినవి అమల్లోకి తెస్తాయి.

వీటిపై ముద్రించారు

ప్రజలు విరివిగా వినియోగించే మందులపైనే వీటిని ముద్రిస్తున్నారు. బీపీ, యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్, విటమిన్ ఔషధాలను తయారు చేసే కంపెనీలు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తుండడంతో ప్రజలకు మేలు జరుగుతోందని ఔషధ నియంత్రణ సహాయ సంచాలకురాలు రజిత తెలిపారు. జ్వరం, అల్సర్లు, చక్కెర, బీపీ ఇలా అన్ని మందులపైనా క్యూఆర్ కోడ్ ఉన్నట్లు చెప్పారు. దశలవారీగా అన్నింటిపైనా వీటిని కంపెనీలు ముద్రిస్తాయని వెల్లడించారు.

**కోడ్ స్కాన్ చేస్తే..**

సంబంధిత మందు దేనికి పనిచేస్తుందో తెలుస్తుంది.

ఏ మోతాదులో ఏఏ పదార్థాలు వినియోగించారో ఉంటుంది.

దాన్ని ఎక్కడ తయారు చేశారో ప్రాంతం పేరు

ఏ ఉపశమనం కోసం వినియోగిస్తారో వివరాలు

ఎలా.. ఏ మోతాదులో వినియోగించాలన్న సమాచారం

ఎటువంటి రుగ్మతులు ఉన్నవారు వాటిని వినియోగించుకూడదనే జాగ్రత్తలు పొందుపరుస్తున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం, 14 డిసెంబర్ 2025

3

www.viswamvoice.com


# సీఎం చంద్రబాబు మాటే శాసనం

**రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ పై వైసీపీ చౌకబారు రాజకీయాలు - పిల్ల కాకుల.. కావు కేకలు ప్రజలు నమ్మొద్దు**
**ఉనికి కోసమే.. ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు - వైసీపీ దిగజారుడు ప్రచారం అభూత కల్పన - వైసీపీ తీరుపై కూటమి నాయకుల ఫైర్**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం రెవిన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యధాతథంగా కొనసాగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినా వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ.. ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, పిల్ల కాకుల కావు కేకలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వాసంశెట్టి సత్యంతో పాటు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, కాటే సుబ్రహ్మణ్యంలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంను రెండుసార్లు కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నప్పటికీ వైసీపీ వాళ్ళు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మా నాయకుడు చంద్రబాబు



మాట తప్పే వాడు కాదని, ఈ విషయమై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని వివరించారు. వైసిపి వాళ్లు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా క్రియలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందని వైసిపి వాళ్లకు ఎవరు చెప్పారో.. చెప్పాలని సవాల్ విసిరారు. మంత్రి సుభాష్ 18 నెలల కాలంలో సుమారు 170 కోట్లు తో నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేశారన్నారు. ప్రజల్లో అలజడి స ృష్టించి తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. త్వరలో ముఖ్యమంత్రితో జరగనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత డివిజన్ కు మరింత మేలు చేకూరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి సంక్షేమాన్ని, మంత్రి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న ప్రగతి కోసం మాట్లాడలేక ఉనికిని కాపాడుకోవడానికి అబూత కల్పన ప్రచారం చేస్తున్నారని ఎండగట్టారు. రామచంద్రపురం డివిజన్ తరలిపోతే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే టిడిపి పార్టీలోకి పెద్ద ఎత్తున జాయిన్ అవుతున్నారన్న విషయం మర్చిపోయారా.. అని ప్రశ్నించారు. రెవిన్యూ డివిజన్ విషయాన్ని మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని విమర్శించారు. పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ మాట్లాడుతూ జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీ కాదా.. దీనికి సమాధానం చెప్పాలి అంటూ విమర్శించారు. ఈ పరిస్థితికి కారణం వైసిపి అని, రాజకీయ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఎస్కేపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగువిధంగా బుద్ధి చెబుతారని మండిపడ్డారు. కాటే సుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమం, మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ఈ విధంగా దిగతాడు దిగజారుడు చర్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఇకనైనా వైసీపీ వాళ్లు దిగజారుడు రాజకీయాలు మాని, నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, శివాలయం చైర్మన్ గణేష్ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, గడి గోవిందు, చిల్లి నాగేశ్వరరావు, దొమ్మలపాటి విజయలక్ష్మి, ఏసుదాసు, మురళి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాల తేదీలు ప్రభుత్వ ప్రకటన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2027 గోదావరి పుష్కరాల తేదీలను అధికారికంగా ప్రకటించింది. రెవెన్యూ (ఎండోమెంట్స్-2) విభాగం జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నం.1575, తేదీ 12.12.2025 ప్రకారం, గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26వ తేదీ నుండి ప్రారంభమై 12 రోజుల పాటు కొనసాగి జూలై 7వ తేదీతో ముగియనున్నా యని ప్రభుత్వం స్పష్టం చేసింది. విజయవాడలోని ఎండోమెంట్స్ కమిషనర్ (ఎఫ్ ఎ సి) నుంచి అందిన ప్రతిపాదనలు, తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణప్రసాద్ అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సంబంధిత నోటిఫికేషన్‌ను ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ గెజిట్ అసాధారణ సంచికలో ప్రచురించనున్నట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది. “2027 గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించబడతాయి” అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ, ఈ తేదీలను అన్ని శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం పాటించాల్సినవిగా పేర్కొంది.

# ప్రజలకు కనిపించేది అభివృద్ధి కాదు మోసమే..!

**రాజమండ్రిపై సీఎం ఎప్పుడు చిన్న చూపే : బిసివై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు**



**రాజమహేంద్రవరం,** ప్రజలకు అభివృద్ధి పేరుతో హామీల మోత మోగించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలకే పరిమితమై చేతల్లో మాత్రం పూర్తిగా విఫలమైంది. పుష్కరాలకు ముహూ ర్తాలు పెట్టడం తప్ప,అవసరమైన పనులకు ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. రాజమండ్రి అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎప్పుడూ చిన్న చూపే! ఉభయగోదావరి ప్రజలను రాజకీయంగా ఉపయోగించుకుని, అవసరం తీరగానే విస్మరించే ధోరణి చంద్రబాబు ది అని ఇక్కడ ప్రజలకు బాగా తెలుసు. ప్రకటనలు ఉన్నాయి.. క్యాబినెట్ సమావేశాలు ఉన్నాయి.. ప్రెస్ మీట్లు ఉన్నాయి..కానీ ప్రజలకు కనిపించేది అభివ ృద్ధి కాదు మోసమే.! ఇది పాలన కాదు..ప్రజల ఓపికను పరీక్షించే మాటల రాజకీయ నాటకం! ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్ర విడిచి లేచి, రాజమండ్రి ప్రజలకు నిజమైన అభివృద్ధి చూపించాలి. లేకపోతే ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన రాజకీయ బుద్ధి చెబుతారు!

# హిందువులంతా ఏకమై ఐక్యతను చాటాలి

**మండలంలో ఘనంగా భారీ హిందూ సమ్మేళన కార్యక్రమం - సనాతన ధర్మ గ్రంథాల సారం హిందువులు తెలుసుకోవాలి**
**సమాజంలో ఆర్ఎస్ఎస్ సేవలు వెలకట్టలేనివి - గాయత్రి ఆస్థాన పీఠాధిపతి ఇటుకరాళ్ళ సుబ్రహ్మణ్య శర్మ**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ సేవలో స్వయం సేవక్ సంఘ్ పాత్ర ప్రత్యేకమైనదని, ఆడంబరాలకు అత్యవసర సమయాల్లో సంఘ్ సభ్యులు సేవలు ఎనలేనివని శ్రీ గాయత్రి ఆస్థాన పీఠాధిపతి ఇటుకరాళ్ళ సుబ్రహ్మణ్య శర్మ పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ సమావేశ ప్రాంగణంలో శనివారం భారీ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం లోని పలు గ్రామాల నుండి భారీగా జనసమీకరణ జరగగా, ప్రముఖ న్యాయవాది తాడి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా గాయాత్రి ఆస్థాన పీఠాధిపతి ఇటుకరాళ్ళ సుబ్రహ్మణ్య శర్మ, ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు జి.ఎస్.ఎన్ రెడ్డి, ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ ప్రాంతం కార్యదర్శి ఖండవిల్లి సూర్యనారాయణ లు పాల్గొన్నారు. తొలుత మహిళలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమం హరిదాసు కీర్తనలు, నృత్యాలు, చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారి స్నిగ్ధ భగవద్గీత శ్లోకాలు వల్లించడంతో సభా ప్రాంగణం హర్షం ధ్వనులు వినిపించాయి. ఈ కార్యక్రమంలో తొలుత విశిష్ట అతిథి



సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుల సేవలు వెలకట్టలేనివని, సంఘ్ సభ్యులు తమ ధర్మమే తమకు ముఖ్యంగా పరిమత సహనం వహిస్తూ, వేగవంతమైన సేవలను అందిస్తారని కొనియాడారు. తమకు ప్రత్యేక గొప్ప కోరుకోని వ్యక్తులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలేనని, సొంత కార్యక్రమాలను సైతం వాయిదా వేసి, సమాజ సేవ చేసే గుణం ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలకు ఉందని అన్నారు. ఇతర దేశాల లో ఉన్న కట్టుబాటు, శుభ్రత మన దేశంలో కనబడదని, ఎంతటి పరిస్థితులలో నైనా ఎదురెళ్లి నిలబడే తత్వం సంఘ్ సభ్యులదని అలాంటి సంఘ్ కార్యక్రమాలు మండలంలో ప్రారంభమవడం హర్ష దాయకం అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ మానవాళికి భగవద్గీత గొప్పతత్వాన్ని నేర్పిస్తుందని, భారతదేశ శాస్త్రవేత్తలకు ప్రపంచంలోనే గొప్ప గౌరవం ఉందని, దీనికి మూలమైన సనాతన గ్రంథాలలోని విషయాలను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య వక్తగా పాల్గొన్న ఖండవిల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎంతో విలువైన దేశ సంపద విదేశీ వస్తువులను పొందడం ద్వారా విదేశీయుల చేయబడినందుతున్నాయని, స్వదేశీ వస్తువులను కొనడం ద్వారా దేశ సంపదను కాపాడుకోవచ్చని సూచించారు. దేశంలోని హిందువులు ఐక్యతతో మెలగాలని వివరిస్తూ, పలు సూచనలు చేశారు. మహిళా వక్తగా నల్లమిల్లి కృష్ణవేణి ఛత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వారిని గూర్చి మాట్లాడిన పలుకులు ఆకట్టుకున్నాయి. వక్తలకు సన్మానం, ప్రసాద వితరణతో కార్యక్రమం ఆద్యంతం వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో సమితి కార్య నిర్వాహక కార్యదర్శి నల్లమిల్లి రామక ృషా?రెడ్డి, సమితి కోశాధికారి, లొల్ల గ్రామ సర్పంచ్ చాత్రాతి జానకి రాంబాబు, సహ కార్యదర్శి రాయుడు రమేష్ బాబు, ఆవుపాటి అమ్మాయి లింగం, కాలా రాంబాబు, అంగర జనార్ధనా చార్యులు, ఆకుల వీరబాబు, ముప్పాటి కృష్ణ, ఖండవిల్లి సునీల్, మండల ప్రముఖులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదవారికి మంతెన శ్రీనివాస్ రాజు సహాయం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదవారి మధ్యలో మంతెన గ్రూప్స్ ఛైర్మెన్ మంతెన శ్రీనివాస్ రాజు పుట్టినరోజు వేడుకలు,ఈ సందర్భంగా బాబు అన్న టీమ్ ఆర్థిక సహకారంతో 25,000 వేల రూపాయల సహకారంతో రాజమండ్రి పట్టణంలోని జీయోన్ అందుల వికలాంగుల అనాధాశ్రమం లో ఉన్న 70 మంది పిల్లలకు నిత్యవసర వస్తువులు,బుక్స్,పెన్నులు, ఫ్రూట్స్ మరియు వ ృద్ధ ఆశ్రమాలకు స్వీట్స్,ఫ్రూట్స్ పేదవారికి భోజనాలు, దుప్పట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు, కిషోర్, ప్రభాస్, రాజీవ్, చందులు పాల్గొన్నారు.




**చింతూరు క్రికెట్ అసోసియేషన్ (సిసిఏ) క్రీడలను ప్రారంభించిన**

# జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు క్రికెట్ అసోసియేషన్ సిసిఏ ఆధ్వర్యంలో చింతూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ కరచాలనం చేశారు. టాస్ గెలిచిన ఎస్ఎఫ్ఐ ఎవెంజర్స్ బౌలింగ్ ఎంచుకోవడం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఎవెంజర్ సీసీఏలు తొలి మ్యాచ్లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో సిసిఏ వారు గెలుపొందారు. క్రీడలను ఉద్దేశించి జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాభివ ృద్ధిని గ్రామాభివ ృద్ధి దేశాభివ ృద్ధికి ఎంతో తోడ్పడతాయని చెడు వ్యసనాల నుండి దూరం ఉంచడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కూడా కాపాడే విషయంలో క్రీడలు ఎంతో తోడ్పడుగా ఉంటాయన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వెళ్లే ఉన్నత అవకాశం ఒక క్రీడలకే ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. క్రీడా స్ఫూర్తితో ఆడాలని గెలుపు ఓటములు అనేవి సహజమైనవని ఓటమి గెలుపునకు పునాది అవుతుందని ఓడిన వారు నిరుత్సాహ పడకుండా పట్టుదలతో ఆడితే సాధించవచ్చని ఆయన ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సూచించారు. ఈ క్రీడలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు, రెండవ బహుమతి 30 వేల రూపాయలు మరియు రన్నర్స్ విన్నర్స్ కు మంచి విలువైన కప్పులను కూడా ఆయన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ క్రీడాకారులు హసన్ అలీ, ప్రదిప్, రియాజ్, గణేష్,శంకర్,మురలి ,రాజు పెద్దలు ఇల్లా చిన్నారెడ్డి, పి సాల్మన్ రాజు, బట్ట లక్ష్మణ్ నర్సింహారావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయము**

# గోదావరి వరదకు తాత్కాలిక మూసివేత



**దేవి పట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, గొందూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి చాలా ఉధృతంగా ప్రవహిస్తుఉండడం వల్ల శ్రీ గండి పోసమ్మ అమ్మవారి ఆలయం మరియు ఆలయ పరిసర ప్రాంతాలు అన్నీ కూడా వరద నీరు, బురదతో నిండి ఉన్నవి.కావున భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనములను తాత్కాలికముగా నిలుపుదల చేయడమైనది ఆలయ కమిటీ తెలిపారు. తిరిగి మేము భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు అనుమతించు తేది ప్రకటించు వరకు ఎవ్వరూ కూడా శ్రీ అమ్మవారి ఆలయం నకు రావద్దు అని మా మనవి. గోదావరి నది అతి వేగంగా ప్రవహిస్తున్నది. గోదావరి నది దగ్గరకు వెళుృట అతి ప్రమాదకరం.ఫోటోలకు గానీ, సెల్ఫీలకు గానీ మరి ఏ ఇతర పనులకు గానీ గోదావరి నది ఒడ్డులకు గానీ, గోదావరి నది దరిదాపులకు గానీ వెళ్ళరాదు అనీ ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస రెడ్డి ఛైర్మన్, ధర్మకర్తల మండలి శ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం, గొందూరు వారూ తెలిపారు.

# మద్దులగూడెం గ్రామంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**అద్భుతమైన సందేశం ఇచ్చిన దైవజనులు సైమన్ శ్రీ కమల్**

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మద్దులగూడెం గ్రామంలో యేసు క్రీస్తు ప్రార్ధన మందిరంలో పాస్టర్ స్యాముయేల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో అతిధిగా విచ్చేసిన దైవజనులు సైమన్ శ్రీ కమల్ యేసు క్రీస్తు జననం, దేవుని యొక్క మంచి మాటలు చక్కగా వివరించినారు. ఈ కార్యక్రమలో దైవజనులు సైమన్ శ్రీ కమల్, కే వి కాంతారావు, స్తానిక పాస్టర్ స్యాముయేల్ శ్రీనువాస్, సంఘ విశ్వాసులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మద్దులగూడెం గ్రామంలో...**




మద్దులగూడెం గ్రామంలో యేసు క్రీస్తు ప్రార్ధన మందిరంలో పాస్టర్ స్యాముయేల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో అతిధిగా విచ్చేసిన దైవజనులు సైమన్ శ్రీ కమల్ యేసు క్రీస్తు జననం , దేవుని యొక్క మంచి మాటలు చక్కగా వివరించినారు .ఈ కార్యక్రమలో దైవజనులు సైమన్ శ్రీ కమల్ , కే వి కాంతారావు , స్తానిక పాస్టర్ స్యాముయేల్ శ్రీనువాస్ , సంఘ విశ్వాసులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడ్ ఆఫ్ ఏపీ : కూటమి జాగ్రత్త పడాల్సిందే..!

ఏడాదికి అయిదు లక్షలు మొత్తం 20 లక్షల హామీని వారు నమ్మడం లేదు అని అంటున్నారు. నిరుద్యోగ భృతి నెలకు మూడు వేలు అన్నది ఇవ్వలేరని చెబుతున్నారు.ఆత్మ సాక్షి సర్వే పేరుతో ఒక అధ్యయనం ఇపుడు ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. మూడ్ ఆఫ్ ఏపీ గా ఈ సర్వే చేశారు. నిజం చెప్పాలీ అంటే ఇపుడు ఎన్నికలు అయితే లేవు. ఇక స్థానిక ఎన్నికలు వచ్చే ఏడాది ఉన్నాయి. కానీ ఇంతలోనే ఏపీ జనం కూటమి ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు. ఏడాదిన్నర పాలన మీద జనం అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయి అన్న దాని మీద ఈ సర్వే నిర్వహించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి డిసెంబర్ పది వరకూ అంటే దాదాపుగా డెబ్బై రోజుల పాటు చేసిన ఈ సర్వే ప్రకారం చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత మెల్లగా మొదలైంది అన్నది అర్థం అవుతోంది. ఇక వివిధ వర్గాల ప్రజానీకం అయితే కూటమి పాలన మీద పెట్టుకున్న ఆశలు తీరే చాన్స్ లేదని అపుడే నిర్ధారణకు రావడం డేంజర్ బెల్స్ మోగిస్తున్నట్లే అంటున్నారు. అన్నిటికన్నా ముఖ్యమైన అంశం ఏమిటి అంటే కూటమిలోని ఎమ్మెల్యేలలో అత్యధిక శాతం మాత్రం రెడ్ జోన్ లో ఉన్నట్లుగా సర్వే వెల్లడించింది. ఇక ఆరెంజ్ జోన్ లో ఉన్న వారు అయితే ఫర్వాలేదు అన్నట్లుగా ఉండగా గ్రీన్ జోన్ లో ఉన్న వారు చూస్తే తక్కువ మందే కనిపిస్తున్నారు. అంటే ఎమ్మెల్యేల పనితీరులో కూటమిలోని మూడు పార్టీలు జాగ్రత్తపడాలని కూడా ఈ సర్వే ఫలితాలు సూచిస్తున్నాయి.

**రెడ్ జోన్ లో మెజారిటీ :**

కూటమి పార్టీలకు 2024 ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీని అందించారు. అయితే కేవలం ఏడాదిన్నర కాలంలోనే చాలా మంది మీద వ్యతిరేకత వచ్చినట్లుగా తెలుస్తోంది. రెడ్ జోన్ లో ఉన్న వారి లిస్ట్ చూస్తే టీడీపీ నుంచి 73 మంది, జనసేన నుంచి 12 మంది, బీజేపీ నుంచి ఏడు మంది ఉన్నారు. అంటే టోటల్ గా 92 మంది అన్న మాట. జిల్లాల వారీగా చూస్తే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది సీట్లు ఉంటే నుంచి టీడీపీ 4, జనసేన బీజేపీ ఒకటిగా రెడ్ జోన్ లో ఉన్నారు. విజయనగరంలో 9 సీట్లు ఉంటే టీడీపీ 5, జనసేన 1గా ఉంది. విశాఖ జిల్లాలో చూస్తే మొత్తం 15 సీట్లకు గానూ టీడీపీ 3, జనసేన రెండు రెడ్ జోన్ లో ఉన్నాయి. తూర్పుగోదావరిలో 19 సీట్లు ఉంటే టీడీపీ 7, జనసేన 2, బీజేపీ 1 రెడ్ జోన్ లో ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా తీసుకుంటే 15 సీట్లకు గానూ టీడీపీ 3, జనసేన 4 ఉన్నాయి. అక్కడ కూడా అలాగే : ఇక కృషా? జిల్లాలో 16 సీట్లు ఉంటే టీడీపీకి చెందిన 6 గురు, బీజేపీకి చెందిన ఒకరు రెడ్ జోన్ లో ఉన్నారు. గుంటూరు 17 సీట్లు ఉంటే టీడీపీ 9, జనసేన 1 ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో 12 సీట్లు ఉంటే 5గురు టీడీపీ ఎమ్మెల్యేలు డేంజర్ జోన్ లో ఉన్నారు నెల్లూరులో 10 సీట్లు ఉంటే 5గురు టీడీపీ ఎమ్మెల్యేలు రెడ్ జోన్ లో ఉన్నారు. కడపలో 10 సీట్లు ఉంటే టీడీపీ 4, జనసేన ఒకరు రెడ్ జోన్ లో ఉన్నారు. కర్నూల్ లో 14 సీట్లు ఉంటే 7గురు టీడీపీ ఒక బీజేపీ ఎమ్మెల్యే రెడ్ జోన్ లో ఉన్నారు. అనంతపురంలో చూస్తే 14 సీట్లు ఉంటే 7గురు టీడీపీ ఒక బీజేపీ ఎమ్మెల్యే రెడ్ జోన్ లో ఉన్నారు. చిత్తూరులో 14 సీట్లు ఉంటే 7 మంది టీడీపీ ఒక బీజేపీ ఎమ్మెల్యే రెడ్ జోన్ లో ఉన్నారు. ఫరవాలేదు అన్న ఎమ్మెల్యేలు : ఆరెంజి జోన్ లో ఫరవాలేదు అన్న ఎమ్మెల్యేలను ఉంచారు. వీరి సంఖ్య చూస్తే టీడీపీలో 36 మంది ఉంటే జనసేన నుంచి 5



మంది ఉన్నారు. బీజేపీలో అయితే ఎవరూ లేరు. జిల్లాల వారీగా చూస్తే శ్రీకాకుళం నుంచి టీడీపీలో 3, విజయనగరం నుంచి జీరో, విశాఖపట్నం నుంచి 3, తూర్పుగోదావరి నుంచి టీడీపీ 5, జనసేన 1, పశ్చిమ గోదావరి నుంచి టీడీపీ 2, జనేఅన 2, క్రిషా? టీడీపీ 6, గుంటూరు టీడీపీ 3, ప్రకాశం టీడీపీ 1, నెల్లూరు టీడీపీ 4, కడపలో జీరో, కర్నూల్ లో టీడీపీ 4, అనంతపురం టీడీపీ 2, చిత్తూరు టీడీపీ 3 ఉన్నారు. గ్రీన్ జోన్ లో వీరే : ఇక పనితీరు బెస్ట్ అన్న వారిని గ్రీన్ జోన్ లో ఉంచారు. అలా చూస్తే కనుక కూటమిలో మొత్తం టీడీపీలో 27 మంది, జనసేనలో జనసేనలో 2, బీజేపీలో 2 వైసీపీ నుని 11 మంది ఉన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి చూస్తే టీడీపీలో 1, విజయనగరం నుంచి 3, విశాఖ నుంచి టీడీపీ 1, తూర్పుగోదావరి టీడీపీ 2, జనసేన 1, పశ్చిమ గోదావరి టీడీపీ 4, కృష్ణా టీడీపీ 1, జనసేన 1, బీజేపీ 1, గుంటూరు టీడీపీ నుంచి 5, ప్రకాశం టీడీపీ నుంచి 4, నెల్లూరు టీడీపీ నుంచి 1, కడప టీడీపీ నుంచి 1, కర్నూల్ జీరో, అనంతపురం టీడీపీ 2, చిత్తూరు 2 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మంత్రులలో చూస్తే : ఇక ఏపీ కేబినెట్ లో 24 మంది మంత్రులు ఉన్నారు. అందులో చూస్తే కనుక రెడ్ జోన్ లో ఏకంగా 14 మంది ఉంటే ఆరెంజ్ జోన్ లో 5 మంది గ్రీన్ జోన్ లో 6 మంది ఉన్నారు. దీనిని బట్టి చూస్తే మంత్రులలో పని మంత్రులు ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని ఈ సర్వే చెబుతోంది అన్న మాట. ఎంపీలలో ఇదే తీరు : ఏపీలో ఉన్న మొత్తం 25 మంది ఎంపీలలో కూటమి నుంచి 21 మంది గెలిచారు. ఇందులో 13 మంది ఎంపీలు రెడ్ జోన్ లో ఉంటే , ఆరెంజ్ జోన్ లో ముగ్గురు, గ్రీన్ జోన్ లో 5 ఉన్నారు అని లెక్క తేలుతోంది. అంటే ఎంపీలు కూడా మెజారిటీ పనితీరు మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సర్వే చెబుతోంది అన్న మాట. ఈ వర్గాలు చెప్పింది ఇదే : ఇక ఆత్మ సాక్షి సర్వే చూస్తే కనుక మహిళలు, పురుషులను చెరి యాభై శాతం తీసుకుని ఈ సర్వే చశారు. ఇందులో నిరు నిరుద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగులను, అలాగే రిటైర్డు ఉద్యోగులను, చిన్న వ్యాపారస్తులను, కాలేజ్, యూనివర్శిటీ విద్యార్థులను, పెన్షన్లు తీసుకుంటున్న వృద్ధులను, అలాగే వివిధ వయసులలో ఉన్న వారిని అందరినీ కలిపి ఒక సమగ్రమైన సర్వేను చేసినట్లుగా చెబుతున్నారు. వీరంతా కూటమి ప్రభుత్వం మీద తమ అభిప్రయాన్ని వ్యక్తం చేశారు. ఈ అంశాలన్నీ మీద : ఏపీలో అమరావతి రాజధాని అలాగే జీవనాడిగా ఉన్న పోలవరం విశాఖ స్టీల్ ప్లాంట్, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, మద్యం, ఇసుక పాలసీల మీద మైనింగ్ విధానం మీద ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరు మీద, ఎమ్మెల్యేలు ఎంపీలు, మంత్రుల పనితీరు మీద ప్రభుత్వం ఓవరాల్ గా పనిచేస్తున్న విధానం మీద వీరిని ప్రశ్నించినపుడు మెజారిటీ సెక్షన్లు పెదవి విరిచినట్లుగా ఈ సర్వే అయితే స్పష్టం చేస్తోంది అని అంటున్నారు. గ్రౌండ్ రియాలిటీ ఇదీ : ఇక ఏపీలో మొత్తం నియోజకవర్గాలు చూస్తే కనుక టీడీపీకి జనసేనకు బీజేపీకి మధ్య కార్యకర్తలు నాయకుల మధ్య దిగువ స్థాయిలో కో ఆర్డినేషన్ అయితే లేదు అన్నది సర్వే చెబుతున్న విషయంగా ఉంది. టీడీపీ కూటమితో కలసి పదిహేనేళ్ళ ప్రయాణం అని జనసేన చెప్పడం మీద ఆ పార్టీలో అసంతృప్తి ఉందని అంటున్నారు. ఇది కాపు సామాజిక వర్గంలో నిరాశను పెంచుతోంది అని అంటున్నారు. ఇక ఎమ్మెల్యేల పనితీరు చూస్తే ఉత్తరాంధ్ర జిల్లాలలో మరీ నిరాశాజనకంగా ఉందని అంటున్నారు. రైతాంగం ఆవేదన : కూటమి ప్రభుత్వం పనితీరు పట్ల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. తమకు గిట్టుబాటు ధర దక్కడం లేదని అంటోంది. వరి పొగాకు, మిర్చీ, కొబ్బరి, వేరు శనగ, టమోటా అరటి రైతులు అంతా నిరాశలో ఉన్నారు అని అంటున్నారు. సబ్సిడీ ఇవ్వకపోవడం, ఎరువులు పురుగుల మందు వంటి వాటి విషయంలో సకాలంలో ఇవ్వకపోవడం మీద కూడా వారంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉచిత బీమా పథకం లేదని చెబుతున్నారు. నిరుద్యోగ యువత సైతం : ఏడాదికి అయిదు లక్షలు మొత్తం 20 లక్షల హామీని వారు నమ్మడం లేదు అని అంటున్నారు. నిరుద్యోగ భృతి నెలకు మూడు వేలు అన్నది ఇవ్వలేరని చెబుతున్నారు. విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు సైతం తమకు రావాల్సిన డీఏ బకాయిలు, మెడికల్ రీ ఇంబర్స్ మెంట్ లేదని, పే కమిషన్ ఊసే కూటమి ప్రభుత్వం ఎత్తడం లేదని ఆగ్రహంగా ఉన్నారని సర్వే తేల్చింది. బదిలీలలో రాజకీయ జోక్యం పెరిగిందని వారు అంటున్నారు. సామాజిక పెన్షన్ నాలుగు వేలు ఇస్తున్నందుకు సంతోషంగా ఉన్నా చాలా మంది అర్హులకు అయితే ఇంకా దక్కలేదని ఆవేదన లబ్దిదారులలో ఉంది అని అంటున్నారు. ఇసుక మద్యం మీద వ్యతిరేకత : ఉచిత ఇసుక అన్నా అది అమలు కావడం లేదని అంటున్నారు. మద్యం విషయం తీసుకుంటే బెల్ట్ షాపులను ఎక్కడికక్కడ పెట్టి విచ్చలవిడిగా పారిస్తున్నారు అని సగటు ప్రజానీకం ఆందోళన చెందుతోంది. బెల్ట్ షాపుల వల్ల రాజకీయ అవినీతి ఎక్కువగా ఉందని చెబుతున్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది అన్న భావన కూడా ఉంది. పేదలకు గృహ నిర్మాణం సరిగ్గా లేదని కూడా జనాల నుంచి వచ్చిన అభిప్రాయంగా ఉంది. 19 ఏళ్ళ నుంచి 59 వయసు మధ్యలో మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని మోసం చేశారు అన్న భావన ఉంది. అమరావతి మీద సైతం : ఇక చూస్తే అమరావతి 2029 నాటికి కూడా పూర్తి కాదని ఎక్కువ మంది అభిప్రాయపడడం ఒక విషయం అయితే దానికి ఎక్కువగా అప్పులు చేసి ఖర్చు చేస్తున్నారు అన్న భావన కూడా వ్యక్తం అయింది పోలవరం సైతం సకాలంలో పూర్తి కాదనే చాలా మంది అంటున్నారు. నిర్వాసితులకు న్యాయం జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని మెడికల కాలేజీలను కూడా ప్రభుత్వమే నడపాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు కావడం లేదని 108 వాహనాలు కూడా కనిపించడం లేదని కూడా జనాల ఫిర్యాదుగా ఉంది. మొత్తం మీద చూస్తే ప్రభుత్వం ఇంకా సర్దుకోవాల్సినవి చాలా ఉన్నాయని ఈ సర్వే చెబుతోంది.

# గోదావరి పుష్కరాల తేదీలు ఖరారు?

## ఎప్పటి నుంచి అంటే..



కూటమి ప్రభుత్వం 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల తేదీలు ప్రకటించింది. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించనున్నారు. 12 రోజులపాటు గోదావరి పుష్కరాలు కొనసాగనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. టిటిడి ఆస్థాన సిద్ధాంతి అభిప్రాయం మేరకు గోదావరి పుష్కరాల తేదీలు ప్రకటించారు. విజయవాడ ఎండోమెంట్స్ కమిషనర్ ప్రతిపాదనలను ఆమోదించి ప్రభుత్వం ఈ నిర?యం ప్రకటించింది. గోదావరి పుష్కరాలకు సంబంధించిన నోటిఫికేషన్ ను కూడా జారీచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మూడోసారి గోదావరి పుష్కరాలు జరుగుతున్నాయి. ఇంతకు ముందు రెండుసార్లు ఆయన సారథ్యంలోనే పుష్కరాలు జరిగాయి.తెలంగాణ ఏర్పాటు అనంతరం నవ్యాంధ్రప్రదేశ్ కి చంద్రబాబునాయుడు సీఎంగా ఉండగానే గోదావరి పుష్కరాలు 2015 ఏడాది జులై 14 నుంచి జులై 25 వరకు జరిగాయి. అప్పట్లో 5.20 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు. అల్లూరి, ఏలూరు, ఉభయ గోదావరి జిల్లాలు, కోనసీమ జిల్లాల్లో గోదావరి నది ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నదీస్నానం కోసం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.13 రాష్ట్ర శాఖలతో పాటుగా రైల్వేశాఖ కలిపి మొత్తం 14 శాఖలు పుష్కరాల ఏర్పాట్లలో పాల్గొంటాయి. ఈ సారి భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇందుకోసం కుంభమేళా స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. గోదావరి ఏపీలో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో ప్రవహిస్తుంది. గత పుష్కరాల్లో 202 ఘాట్లు ఏర్పాట్లు చేశారు. ఇందులో కుడివైపు 127, ఎడమవైపు 75 ఘాట్లు ఉన్నాయి. ఈసారి మరిన్ని ఘాట్లు పెంచాల్సి ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం రోజుకు 75 లక్షల యాత్రికులు పుష్కరాలలో స్నానం చేస్తారని భావిస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం నుంచి కాతేరు వరకూ 17 ఘాట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా అవసరాలకు అనుగుణంగా వీటిని విస్తరించాలని భావిస్తున్నారు. అందుకోసం మూడు విభాగాలుగా ఘాట్లను పెంచుతున్నారు. ఇక పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం భారీ ఎత్తున కసరత్తు చేస్తోంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఇద్దరు సీనియర్ ఐఏఎస్ లను ప్రత్యేకాధికారులుగా నియమించారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం దేవాదాయ శాఖకు రూ.2,105 కోట్లు విడుదల చేసింది.

# ప్రజల నమ్మకానికి కేరాఫ్.. ఏపీ, తెలంగాణ!

ప్రజల నమ్మకానికి, ప్రభుత్వంపై విశ్వాసానికి కేరాఫ్ గా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఒకే వరుసలో నిలబడ్డాయి. తాజాగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, అభివృద్ధి చెందుతున్న రంగాలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) నివేదిక రూపొందించింది. దీనిలో ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల జాబితాను వెల్లడించింది. ఈ జాబితాలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ఒకే తరహాలో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పడం విశేషం. ముఖ్యంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే విషయంలో ఏపీ, తెలంగాణ 74 మార్కులతో పదవ స్థానంలో నిలిచాయి. వాస్తవానికి 2022 -21 సమయంలో ఈ రెండు రాష్ట్రాలు 20వ స్థానంలో ఉన్నాయి. అయితే, అనూహ్యంగా రెండు సంవత్సరాల సమయంలోనే పదో స్థానానికి పెరగడం గమనార్హం. ప్రజల్లో పెరిగిన విశ్వాసానికి అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలపై పెరిగిన నమ్మకానికి ఇది నిదర్శనంగా మారాయన్నది ఆర్బీఐ చేసిన విశ్లేషణ. ఏపీ విషయాన్ని తీసుకుంటే.. పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ఉద్యోగ కల్పన, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అదేవిధంగా ప్రజల ఆర్థిక కొనుగోలు శక్తిని పెంచేదిశగా కూడా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నది ఆర్బీఐ పేర్కొన్న ప్రధాన విషయం. అదే విధంగా తెలంగాణలో కూడా ప్రజల ఆదాయాన్ని, ప్రభుత్వాన్ని నడిపించే తీరులో జరుగుతున్న మార్పులను ప్రజలు గమనిస్తున్నట్టు ఆర్బీఐ నివేదిక స్పష్టం చేసింది. ఇమ్రాన్ ఖాన్ భార్య ఆవేదన ఈ రెండు అంశాల్లో కూడా ప్రజలు అత్యంత విశ్వసనీయంగా ఉన్నారని ప్రభుత్వాలపై నమ్మకంతో ఉన్నారని పేర్కొంది. ప్రధానంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది విద్యుత్ రంగం. ఇటు ఏపీలోనూ అటు తెలంగాణలోనూ విద్యుత్ ధరలను నిలకడగా ఉంచడం, తరచుగా పెంచకుండా పునరుత్పాదక ఇందన మనరులను ఉపయోగించుకునే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయడం వంటివి కలిసి వస్తున్నాయి. అదే విధంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవడం ద్వారా ఇరు రాష్ట్రాలు ఒకే దిశలో అభివృద్ధి చెందుతున్నాయి అని కూడా స్పష్టం చేసింది. ఇక ఈ జాబితాలో కేరళ, ఉత్తరాఖండ్ ముందు వరుసలో ఉన్నాయి. తర్వాత స్థానంలో తమిళనాడు ఉంది. వీటి తర్వాత అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ, తెలంగాణ ఉన్నాయని రాబోయే 10 సంవత్సరాల్లో మరింతగా అభివృద్ధి చెందుతాయని కూడా ఆర్బీఐ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే వార్షిక తలసరి ఆదాయం అదేవిధంగా వరి విస్తీర్ణం వంటి విషయాల్లో తెలంగాణ ఒకింత ముందు వరుసలో ఉంది. అదేవిధంగా ద్రవ్యోల్బణాన్ని తగ్గించే విషయంలో కూడా తెలంగాణ పనితీరు బాగుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఏదేమైనా 2047 నాటికి 30 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ, అదే విధంగా 2047 నాటికి ఏపీని ప్రపంచ స్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి ఆర్బీఐ నుంచి మంచి మార్కులు పడటం విశేషం.

# అమరావతికి రాజముద్ర... అడ్డంకులు అవేనా..?



అమరావతిని ఏపీకి రాజధానిగా చేస్తూ కేంద్రం పార్లమెంట్ లో తీర్మానం చేయాల్సి ఉంది. ఆ మీదట రాష్ట్రపతి రాజ ముద్రతో అధికారికంగా గెజిట్ లో చోటు దక్కుతుంది. అపుడు దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానులతో కూడిన మ్యాప్ లో అమరావతికి కూడా చోటు దక్కుతుంది. అయితే ఇది అనుకున్నంత సులువు అయినది కాదు అని అంటున్నారు. నిజానికి చూస్తే చాలా ఈజీగా జరగాల్సిన ప్రక్రియ అని అంతా అనుకుంటారు. ఎందుకు అంటే కేంద్రంలో ఏపీలో కూడా ఎన్డీయే ప్రభుత్వం ఉంది. తలచుకుంటే చిటికలో పని అని అంటున్నారు. అఫ్ కోర్స్ రాజకీయంగా చూస్తే అదే కరెక్ట్. కానీ ఒక విషయం మీద తీర్మానం కానీ చట్టాలు కానీ చేయాలనుకున్నపుడు రాజ్యాంగపరమైన అన్ని చిక్కులూ దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం అయితే ఉంది. అమరావతి రాజధాని విషయంలో కూడా ఇపుడు ఎదురవుతున్న కొన్ని చిక్కు ముడులు విప్పాల్సి ఉంది.

**ఏమిటా చిక్కులు అంటే :**

ఏపీ విభజన చట్టంలో సవరణలు ప్రతిపాదిస్తూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఉభయ సభలలో తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. ఆ సవరణలు ఏంటి అంటే ఏపీకి రాజధానిగా ఫలనా ప్రాంతాన్ని గుర్తించాలని చెప్పాలి. అలాగే ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కి గడువు తీరింది కాబట్టి కొనసాగించడం లేదని స్పష్టం చేయాలి. దీని మీద ఫైల్ తయారు చేసే ప్రక్రియలోనే కొన్ని చిక్కులు ఎదురయ్యాయని అంటున్నారు. 2014 జూన్ 2న తెలంగాణా స్టేట్ ఏర్పాటు అయింది ఆనాటి నుంచి 2024 జూన్ 2 వరకూ ఏపీకి తెలంగాణాకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుందని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. దాంతో కొత్తగా ఏపీ రాజధానిని గుర్తించాలి అంటే 2024 జూన్ 2 తరువాతనే వర్తించేటట్లుగా బిల్లు రూపొందిస్తారా లేక ముందుగానే చేస్తారా అన్నది ఒక చర్చగా ఉంది. ఇక్కడే చిక్కుముడులు పడుతున్నాయని అంటున్నారు.

ముందే రాజధాని ప్రకటన : ఇక చూస్తే ఏపీ ప్రభుత్వం 2015 అక్టోబర్ 22న ఏపీకి రాజధానిగా అమరావతిని నిర?యిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చేత భూమి పూజ కూడా చేయించింది. 2014లోనే అమరావతి రాజధాని అని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేశారు. ఆనాడే ఏపీ రాజధాని అమరావతి అని కేంద్రం చేత బిల్లు పెట్టించి ఉంటే సరిపోయేది. కానీ 2024 దాకా ఆగారు. ఇపుడు బిల్లు అంటే 2014 నుంచి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి కేంద్రం ఆనాడు నిధులు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం కూడా ఎన్నో నిధులను వెచ్చించింది. అంతే కాదు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ అధికారికం కావాలంటే పాత డేట్స్ తోనే ఉండాలని అంటున్నారు.

**బడ్జెట్ సెషన్ దాకా :** అందుకే ఈ విషయంలో న్యాయ పరమైన ఇబ్బందులు లేకుండా చూడమని కోరుతూ ఏపీ ప్రభుత్వానికి కేంద్రం సూచించింది అని ప్రచారం అయితే సాగుతోంది. ఆ దిశగా అన్నీ సరి చూసుకుని కేంద్రానికి ప్రతిపాదనలు ఏపీ నుంచి వెళ్ళాల్సి ఉంది. ఇక ఏపీ రాజధాని అంటే ఎంత విస్తీర?ంలో ఉంటుంది ఎక్కడ నుంచి ఎక్కడ హద్దులు ఉంటాయి అన్నది కూడా ఏపీ ప్రభుత్వం పూర్తిగా స్పష్టం చేయాల్సి ఉంది. ఇంకో వైపు చూస్తే సీడ్ క్యాపిటల్ విస్తీర?ం ఎంత అన్నది ఏపీ సర్కార్ నిర?యించి పంపించినట్లు అయితే కేంద్రం పరిశీలించి బడ్జెట్ సెషన్ సందర్భేగా తీర్మానం ప్రవేశపెట్టి ఉభయ సభలలో ఆమోదిస్తుంది అని అంటున్నారు.

**అనేక పనులు రెడీ :** ఇక అమరావతి అధికారికంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పార్లమెంటులో తీర్మానించి గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేతే కనుక ఆ తరువాత, ఔటర్ రింగ్ రోడ్ వంటి కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కొత్త ఊపు వస్తుందని అంటున్నారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరినట్లుగా అమరావతిని ఏపీ శాశ్వత రాజధానిగా అధికారికంగా ప్రకటించే బిల్లును పార్లమెంటు ఆమోదించడానికి ఢిల్లీ పెద్దలు అయితే సుముఖంగా ఉన్నారని అంటున్నారు. అమరావతి రాజధానిగా గుర్తింపు ఉంటే కనుక నగర అభివృద్ధి కార్యక్రమాలు జోరు చేస్తాయి. ఉద్యోగాలు, పెట్టుబడులు, గృహనిర్మాణం, పర్యావరణం వంటి వాటి మీద కూడా ఫోకస్ చేయడానికి వీలు అవుతుంది. ఇప్పటికి అయితే క్రియాత్మకంగా రాజధానిగా అమరావతి ఉన్నప్పటికీ అధికారిక కేంద్ర బిల్లు చట్టపరమైన హోదాను ఇస్తుంది అన్నది తెలిసిందే.

# ఏపీలో లైన పంచాయతీ హడావుడి..

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హడావుడి కొనసాగుతోంది. ప్రస్తుతం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే తొలిదశ పోలింగ్ ముగిసింది. మరో రెండు విడతల్లో పంచాయతీలకు ఈ నెలలో ఎన్నికలు జరుగుతాయి. ఈ ప్రహసనం ముగిసిన వెంటనే ఏపీలోనూ పంచాయతీ ఫైటింగ్ జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు పంచాయతీ పాలకవర్గాలకు గడువు ఉన్నప్పటికీ, మూడు నెలల ముందుగానే ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించింది. దీంతో సెప్టెంబరు నుంచి ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేసి పంచాయతీ పోరుకు సిద్ధం అవుతోందని చెబుతున్నారు.

ఏపీలో పంచాయతీ ఎన్నికలను తక్షణం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ కు స్పష్టమైన సూచనలు చేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ లో జనగణన ఉండటంతో ముందుగానే పంచాయతీ ఎన్నికలు జరిపించాలని




ప్రభుత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నికల కమిషన్ ఇప్పటికే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసిందని చెబుతున్నారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారని సమాచారం. ఇక ఎన్నికలు ఈవీఎం విధానంలో నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సివుంది. ఇప్పటివరకు పంచాయతీ, స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ సారి నాలుగు విడతల్లో ఈవీఎంల రూపంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ భావిస్తోందని అంటున్నారు.

ఇప్పటివరకు ప్రభుత్వ సూచనల ప్రకారం ఎన్నికల కమిషన్ ముందరేస్తు ప్రక్రియలను పూర్తి చేయడంతో ఎన్నికల నిర్వహణ తేదీని ప్రకటించాల్సివుందని అంటున్నారు. ఏప్రిల్ వరకు పంచాయతీలకు గడువు ఉన్నప్పటికీ జనవరిలోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. జనవరిలో పండగ ఉండటంతో ఆ నెలలో 20వ తేదీ తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందంటున్నారు. జనవరి 20 నుంచి ఫిబ్రవరి 15 మధ్య ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని అంటున్నారు. ఆ సమయంలో ఎండలు తక్కువగా ఉండటం, పరీక్షలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఆలోచనకు తగ్గట్టే ఎన్నికల కమిషన్ సైతం ఆ కాలంలోనే ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో వచ్చే నెలలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ఇక షెడ్యూల్ కు ముందు కొన్ని పంచాయతీల విభజన, కొత్త పంచాయతీల ఏర్పాటు, పంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్రగ్రేడ్ చేసే అవకాశాలను ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ నెలలో పంచాయతీలను విభజించి పాత పంచాయతీలతోపాటే వాటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే తక్కువ సమయం ఉండటం వల్ల కొత్త పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయా? అనే అనుమానం వ్యక్తమవుతోంది. మొత్తానికి ఎన్నికల కమిషన్ హడావుడి చూస్తుంటే వచ్చే నెలలో పంచాయతీ పోరుకు రంగం సిద్ధమైనట్లే అంటున్నారు.

# క్రీడోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

## అంబరాన్ని తాకిన బివిసి అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్ కిరణోత్సవం




**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరంలోని బీవీసీ అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవం ను విద్యార్థుల ప్రతిభ, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పేలా శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన వార్షిక క్రీడోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ స్థాయి క్రీడా ప్రముఖులు నేషనల్ బాస్కెట్ బాల్ కోచ్ విఆర్ రుద్ర, ప్రముఖ బాడ్మింటన్ ప్లేయర్ ఆకుల సునీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక ద ృఢత్వానికి మాత్రమే కాక, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గత వారం రోజులుగా పాఠశాలలో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి, ముగింపు వేడుకలో, ఆయా పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ చురుకుగా పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రశంసా పత్రాలు అందజేశారు. బీవీసీ గ్రూప్ చైర్మన్ బోనం కృష్ణ సతీష్, ఎండీ బోనం విజయలక్ష్మి పాల్గొనీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కనువిందు చేసిన విద్యార్థుల ప్రదర్శన**

క్రీడోత్సవాలు సందరరేగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సమూహాలుగా కలిసి చేసిన విన్యాసాలు, డ్రిల్ ప్రదర్శనలు కనువిందు చేశాయి.వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా చేసిన మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.క్రీడలతో పాటు విద్యార్థుల ప్రతిభను చాటే సాంస్క ృతిక ప్రదర్శనలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ప్రముఖులు, జిల్లా కలెక్టర్ సతీమణి, పలువురు ప్రముఖ డాక్టర్లు , విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### అంబాజీపేట ఏఎంసీ అభివృద్ధికి

# నిధులు మంజూరు చేయాలి

## కమిషనర్ విజయ సునీతకు చైర్మన్ శ్రీనివాస్ విజ్ఞప్తి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నంలో శనివారం విశాఖ రీజియన్ పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్మన్లతో నిర్వహించిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సులో అంబాజీపేట ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. కమిషనర్ విజయ సునీత ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా అంబాజీపేట ఏఎంసీ పరిధిలో చేపట్టవలసిన కీలకమైన అభివ ృద్ధి పనులపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి అమలుకు అవసరమైన నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. మార్కెట్ యార్డు మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, వ్యాపారులు, రైతులకు మరింత సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట ఏఎంసి కార్యదర్శి ఐ. రమేష్ పాల్గొని, ప్రతిపాదిత అభివ ృద్ధి పనుల వివరాలను వివరించారు. కమిషనర్ విజయ సునీత విజ్ఞాపనను స్వీకరించి, అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.

### మందపల్లి దేవస్థానం

# హోమం ఆదాయం వివరాలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మందపల్లి దేవస్థానం శని శాంతి హోమం జరిపించుకుంటున్న భక్తుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందే శ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం ఆదాయం వివరములు తైలాభిషేకముల వివిధ సేవలు టికెట్ వివరాలు ముఖమండపం 19×700/-=13,300/-ఏకాదశ రుద్రాభిషేకం 189×250=47,250/-మహాన్యాస పూర్వకతైలభిషేకం 249× 175 = 43,575/-స్వయం హెూమం 3×800/-= 2400/-ఆయిల్ పోసుకొని దర్శనం187× 80/-= 14,960/- తిలదానం=10 × 50/-= 500/- కేశఖండన = 2 × 40/-= 80/- వ్యక్తి గత రసీదులు ద్వారా = 400/-స్వయం జపం=1 ×2500/- = 2500 స్వయం జపం (దేవస్థానం ద్వారా)= 1 ×8000/-=8,000 మొత్తం= 1,32,965 అన్నప్రసాదం విరాళాలుగా రూ.21012,/-లు పరోక్షపూజలు ద్వారా = 79,000/- మనియార్డలు ద్వారా=14,050 మొత్తం వెరసి రూ. 2,47,027-/- ఆదాయం వచ్చిందని దారపురెడ్డి సురేష్ బాబు సహాయకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

### పరిశ్రమ కంటే ఎక్కువ ఆదాయం తెచ్చేలా

# వ్యవసాయం అభివృద్ధి చెందాలి

## అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలు అందిస్తుంది

## ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి బాలాజీ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయం చేయడం నామోషీ కాదని, వ్యవసాయం ద్వారా పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తీసుకువచ్చేలా అధునాతన పద్ధతులు రావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం శ్రీకృష్ణ దేవర కాపు కళ్యాణ మండపం వేదికగా నూతనంగా నియమితులైన కొత్తపేట బ్లాక్ ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్స వంలో ఆంధ్రప్రదేశ్ బి.సి.కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెలుగు దేశం పార్టీ పోలిట్బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట నియోజక జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, రావులపాలెం కోపరేటివ్ సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు కె.వి. సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కొత్తపేట బ్లాకు ఆత్మ కార్యవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జక్కంపూడి సీతా రామకృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుడప కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం నుంచి రూ.10వేలు, రూ.15వేలు కౌలు వస్తే చాలు అని కొందరు రైతులు అనుకుంటున్నారని అలా కాకుండా వ్యవసాయాన్ని స్వయం సమృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివ ృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి సేద్యం, పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక అభివృద్ధి అందించడం ద్వారా దిగుబడులు పెంచడం చేస్తాయని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితోపాటు అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి ఈ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు ఆత్మ కమిటీలు ఏర్పాటు జరగలేదని రైతులకు మేలు చేయాలన్న ఆలోచన లేకుండా అన్ని వ్యవస్థల్ని వైసీపీ నాయకులు నాశనం చేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి అనేక సహాయకాలు అందిస్తుందని అన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తుందన్నారు. స్వయం సహాయక మహిళలకు ఏదైనా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పెట్టుకుంటే 35శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. కర్షకుల్లో అవగాహన పెంచడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం ఈ మధ్యే జరుపుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టులో రూ.5వేలు, నవంబర్ లో రూ.5వేలు జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని, రూ.3వేల పింఛన్లు రూ.4వేలు అయ్యాయని, దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలు అయ్యాయని, ఉచిత బస్సు పథకం అమలవుతుందని, ఇవన్నీ ఒక ఎత్తు అయితే వ్యవసాయం, రైతన్న బాగుండాలనే ఆలోచన మరో ఎత్తుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్‌పై దృష్టి సారించిందన్నారు. పశుసంవర్ధకం, ఉద్యాన పంటలు వంటి వాటి అభివ ృద్ధికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### విజయదుర్గా పీఠంలో

# దర్శకుడు ఆదిత్య ప్రత్యేక పూజలు

## మనసంతా నువ్వే, నేనున్నాను వంటి చిత్రాలు సంతృప్తినిచ్చాయి సినీ దర్శకుడు వి.ఎన్ ఆదిత్య



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వెదురుపాక విజయ దుర్గా పీఠంతో తనకు మంచి అనుబంధం ఉందని, గతంలో పలుమార్లు పీఠాన్ని సందర్శించినట్లు సినీ దర్శకుడు వి.ఎన్ ఆదిత్య పేర్కొన్నారు. మనసంతా నువ్వే, శ్రీరామ్ నేనున్నాను వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఆయన శనివారం రాయవరం మండలం, వెదురుపాక గ్రామంలో గల విజయదుర్గా పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా విజయదుర్గ అమ్మ వారికి అర్చనలు హారతులు నిర్వహించి, అనంతరం పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు. ఈ సందరరేగా డైరెక్టర్ ఆదిత్య మాట్లాడుతూ తాను దర్శకత్వం వహించిన ఫణి చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతుందని, ఈ చిత్రంలో కేథరిన్ హీరోయిన్ గా నటిస్తున్నారన్నారు. అమెరికాలో సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్, కంప్యూటర్ ఎడిటింగ్ పనులు పూర్తి చేసుకుని త్వరలో విడుదలకు సిద్ధమవుతుందని తెలిపారు. గతంలో తన దర్శకత్వంలో వచ్చిన మనసిచ్చి చూడు, ఆట, రెయిన్ బో, రాజ్,ముగ్గురు తదితర చిత్రాలు సంత ృప్తిని ఇచ్చాయన్నారు. తనకు పీఠంతో మంచి అనుబంధం ఉందని రావి కొండలరావు, రాధాకుమారి దంపతులతో పాటు, రాజబాబు కుటుంబంతో ఉన్న అనుబంధంతో గతంలో పలుమార్లు పీఠాన్ని సందర్శించినట్లు దర్శకుడు వి.ఎన్ ఆదిత్య తెలిపారు.

# మాజీ ఎంపి కుసుమ కన్నుమూత



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి శనివారం ఉదయం కన్నుమూశారు. ఆయనను ఢీల్లీ నుంచి అమలాపురం తీసుకు వస్తున్నారు. స్వగ్రామం విలస గ్రామంలో భౌతిక కాయాన్ని సదర్శనం నిమిత్తం ఉంచుతారు. మూడుసార్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులుగా పని చేశారు. కుసుమ కృష్ణమూర్తి 1940 సెప్టెంబర్ 11న విలస గ్రామంలో జన్మించారు. శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ (ఎస్ కె బి ఆర్) కాలేజీలో విద్యాభ్యాసం చేశారు. ఆంధ్రా, నాగ్‌పూర్ యూనివర్సిటీలలో ఉన్నత చదువులు చదివారు. భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) పార్టీ తరపున కీలక నేతగా వ్యవహరించారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు: 6వ లోక్‌సభ (1977 - 1980), 7వ లోక్‌సభ (1980 - 1984), 9వ లోక్‌సభ (1989 - 1991), షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ కమిటీ (ఎస్ సి/ఎస్ టి వెల్ఫేర్ కమిటీ ) కన్వీనర్‌గా 1980-82 వరకు సేవలు అందించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి) జాయింట్ సెక్రటరీగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

# కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి

## 10 మంది పందెం రాయుళ్లు అరెస్టు - రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులు స్వాధీనం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి గ్రామ శివారులో అక్రమంగా కోడిపందాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ముఠాపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు రావులపాలెం రూరల్ సిఐ బి.హెచ్.విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము, సిబ్బందితో కలిసి ఉచ్చిలి ఏటుగట్టు దిగువున ఏర్పాట్లు చేస్తున్న కోడి పందాల శిబిరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో కోడిపందాలకు ఏర్పాట్లు చేస్తున్న పది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.6 వేల నగదు, 40 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు. అక్రమ జూదాలు, అసాంఘిక కార్యకలాపాలను సహించబోమని హెచ్చరించారు.

### అయినవిల్లి లంక ప్రాంతంలో

# మొసలి కలకలం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజక వర్గం పరిధిలోని అయినవిల్లి లంక గ్రామ సమీపంలో మొసలి సంచారం.పుంత రోడ్డు వెంబడి ఉన్న తోటల్లోని ఒక ఇటుక బట్టీల గుంతలో భారీ మొసలి తిరుగుతుండటాన్ని గమనించిన ప్రజలు. ఇటీవల గోదావరికి వచ్చిన భారీ వరదల కారణంగా ఎగువ ప్రాంతం నుండి ఈ మొసలి ప్రవాహంలో కొట్టుకొచ్చి ఉంటుందని అంచనా గుంతలో మొసలిని చూసి షాక్‌కు అయిన జాలర్లు ప్రాణభయంతో వణికిపోతున్న రైతులు, జాలర్లు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని మొసలి బారిన పడకుండా కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కోటి సంతకాలతో రాష్ట్ర కార్యాలయానికి వైసిపి నాయుకులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** 15వ తేదీన జరగబోవు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి సేకరించిన పత్రాలను రాష్ట్ర కార్యాలయంకు పంపించు కార్యక్రమ ఏర్పాట్ల కోసం ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణకి ఫోన్ కాల్ ద్వారా వివరించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరు కూడా పెద్దయెత్తున నియోజకవర్గాల నుంచి కార్యకర్తలను తీసుకొని వచ్చి విజయవంతం చేయాలని రీజనల్ కో-ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# జిల్లాలో ధాన్యం కొనుగోలుపై ఆరా

## పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ శనివారం ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరుపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ముందుగా పౌరసరఫరాల సంస్థ మేనేజర్, ఇతర అధికారులు ఆయనకు ముమ్మిడివరంలో ఘన స్వాగతం పలికారు అనంతరం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరుపై సదరు సిబ్బందిని వివరాలు అడిగి స్వయంగా ఒక రైతు వద్ద ఆయన సమక్షంలో ధాన్యం కొనుగోలు చేయించినారు. ఈ సందరరేగా అక్కడికి వచ్చిన కొందరు రైతులు రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం అమ్మిన 24 గంటల లోపే తమ ఖాతాలోకి డబ్బులు వేశారని ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియ జేసినారు. అక్కడనుండి రేషన్ షాపులకు రేషన్ పంపించే మండల స్థాయి స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. తదుపరి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అనాతవరం రైతు సేవా కేంద్రం పరిశీలించి నేరుగా జాయింట్ కలెక్టర్ వారిని కలిశారు. అనంతరం స్థానిక కాటన్ అతిథిగా హమందు మీడియా సమావేశం నిర్వహించినారు. ఈ సందరరేగా పట్టణంలోని ప్రముఖ నాయకులు ఆయనను కలిశారు. తదుపరి కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. అక్కడి నుండి రావులపాలెం చేరుకుని ఈతకోట బఫర్ గోదామును పరిశీలించినారు. రామచంద్రపురం మండలం తోటపేట లో ఒక రైతు సేవా కేంద్రాన్ని, దగ్గరలో ఒక రైస్ మిల్లును సందర్శించి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించినారు. ఈ సందరరేగా ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి శ్రీనివాసరావు, అధికారులు బాలాజీ రామ్, సృజన, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. సందర్శించిన ప్రతిచోట సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



### కాకినాడ న్యాయవాదికి

# కేంద్ర ప్రభుత్వం స్టాండింగ్ కమిటీ పదవి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడకు చెందిన ఏపీ హైకోర్టు న్యాయవాది కోన ఎన్‌డివి రమణరావును ఏపీ రాష్ట్ర హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు విలువరించింది. రమణారావు మొదటగా కాకినాడ కోర్టులో కొంతకాలం ప్రాక్టీస్ చేసి అనంతరం రాష్ట్ర హైకోర్టులో గత 15 ఏళ్లు పైబడి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈయన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సుమారు 60 శాఖలకు సంబంధించిన కేసుల్లో ఏపీ రాష్ట్ర హైకోర్టులో తమ వాదనను వినిపించనున్నారు. ప్రభుత్వానికి, పేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నూతనంగా నియమితులైన రమణారావును కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాము శ్రీనివాసరావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు కే రాజేశ్వరరావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజు, సీనియర్ న్యాయవాదులు వేపకాయల రామకృష్ణ ప్రసన్నకుమార్ పిల్లి శ్రీనివాస గౌడ్, జెవి రమణ, సయ్యద్ సాలార్ తదితరులు అభినందించారు.

### 2002-2005 ఓటర్ల సరిపోల్చే

# ప్రక్రియను వేగవంతం చేయాలి

### బూత్ లెవెల్ అధికారులకు ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలు





**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** 2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల వివరాలను 2005 సంవత్సరంతో సరిపోల్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ విధానం ద్వారా ఓటర్ల వివరాల సరిపోల్చే ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రక్రియలో భాగంగా శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను ఆయన శనివారం కాకినాడ నగరంలోని అన్నదాన సమాజంలో పరిశీలించారు. ఈ సందరరేగా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు విధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఆయా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సరిపోల్చాలని సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని బిఎల్వోలకు తెలిపారు. స్పెషల్ ఇన్సెంటివ్ రీజన్ విధానం ద్వారా ముందస్తు ఏర్పాట్లకు మంచి అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల డేటాను పూర్తిస్థాయిలో సరిచేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, ఈఆర్ఓ కేటి సుధాకర్ కూడా నగరంలోని శ్రీరామ్‌నగర్, వెంకట్‌నగర్, గాంధీనగర్, జగన్నాథపురం, డైరీ ఫారం సెంటర్‌లోని రాజు గృహకల్ప సముదాయంలో ఉన్న పోలింగ్ బూత్లను సందర్శించారు. డోర్ టు డోర్ సర్వే ప్రక్రియను పరిశీలించి, బిఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ గోవిందు, బూత్ లెవెల్ అధికారులు (బిఎల్వోలు) తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు సామాజిక దురాచారం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలకు చిన్న వయసులో వివాహం చేయడం వలన వారు శారీరకంగా, మానసికంగా బలహీనులు అవుతున్నందున చిన్న వయసులో వివాహం చేయరాదని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పుగా మారుతున్నాయని అన్నారు. ఎదిగి ఎదగని శరీరం, అవగాహన లేమి, పరిపక్వత లేని మనసు, అమ్మపై ఆధారపడే వయసులో అమ్మగా మారుతున్నారని అన్నారు. బాల్య వివాహ రహిత దేశంగా మారడానికి గాను ఈనెల 27 నుండి మార్చి 8 వరకు వంద రోజులు కార్యక్రమంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తొలిదశగా పాఠశాలలు, కళాశాలలు రెండో దశగా వివిధ కూడలిలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మూడో దశగా మసీదులు, చర్చిలు, హిందూ దేవాలయాల్లో బాల్యవివాహాలు చేయరాదని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు కూడా చిన్న వయసులోనే ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటున్నారని ఇది చట్టరీత్యా నేరమన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. 18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ సువర్ణ రాజు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో

# 24వ స్థానం నుండి మొదటి స్థానానికి పంచాయితీ వ్యవస్థ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** పంచాయతీ పరిధిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, పాలనా సామర్థ్యాలను అభివ ృద్ధి చేసే దిశగా ఏర్పడిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జి ఎస్ ఏ) గతంలో 24 వ స్థానంలో ఉండగా ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో మొదటి స్థానానికి చేరుకుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రమణయ్యపేటలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి, అభివృద్ధికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకాన్ని 2018 ఏప్రిల్ 24న ప్రారంభించిందన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని అభివ ృద్ధి చేయడం, సొంత ఆదాయ వనరులను పెంచుకునే సామర్థ్యాలను పెంచడం, గ్రామసభలు సమర్థవంతంగా నిర్వహించడం, పంచాయతీలకు అధికారాలు బాధ్యతలు వికేంద్రీకరణ, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఈ పథకం యొక్క లక్ష్యాలని అన్నారు. గత ప్రభుత్వం ఈ పథకం అమలును విస్మరించడంతో మన రాష్ట్రం 24 వ స్థానానికి పరిమితమైందన్నారు. పల్లెలను అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో పంచాయతీ రాజ్ శాఖ తీసుకున్న పవన్ కళ్యాణ్ వాటి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో పవన్ కళ్యాణ్ 'ఆర్ జి ఎస్ ఏ 'పథకాన్ని గాడిలో పెట్టడంతో దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుందని అడబాల తెలిపారు.

### అప్పు చేసైనా

# మెడికల్ కళాశాలలను నిర్మించండి..

### పిపిపి విధానం రద్దు చేసే వరకు పోరాటం ఆగదు - అఖిల పక్ష, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వర్ణిక ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ వైఎస్ఆర్‌సిపి, ఆమాద్మీ పార్టీ, బీఎస్పీ, జై భీమ్ పార్టీ, 19 ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని ఖూనీ చెయ్యొద్దని, ఎస్సీ ఎస్టీ బీసీలకు వైద్య విద్యను దూరం చేయొద్దని, వైద్య రంగాన్ని పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మెడికల్ కాలేజీలు నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని, మెడికల్ కాలేజీకి ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించిందని మెడికల్ కాలేజీ లన్ని ప్రభుత్వంలోనే కొనసాగించిందని కానీ నేడు అధికారంలోకి వచ్చిన కూటమి కూటమి ప్రభుత్వం 17 మెడికల్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్వహించక పోతే రాజీనామాలు చేసి గద్దె దిగాలని ఆయన అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తులు ప్రజల ఆస్తులను ప్రైవేటీపరం చేస్తే ప్రజల అగ్రహానికి తట్టుకోలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కుటుంబాలు తమ ఆదాయంలో అత్యధిక భాగాన్ని నాణ్యమైన విద్య వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం పార్టీ ప్రయోజనాల కొరకు కు అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుంది అవి చేసినా చెయ్యకపోయినా పేద వాళ్లకు వైద్యం మాత్రం దూరం చేయొద్దని ఇప్పటికే ప్రభుత్వసామాన్య, వైద్య విధాన, ఏరియా, సిహెచ్‌సి, పీహెచ్‌సీ ఆసుపత్రులలో మందులు కొరత, పరికరాలు, సిబ్బంది తీవ్రంగా ఉందని, అటువంటిది ప్రభుత్వ కాలేజీలో ప్రైవేటుపరం చేస్తే ప్రైవేటు వ్యక్తులు కేవలం లాభాను ద ృష్టిలో ఉంచుకొని పనిచేస్తారని దీనివల్ల మధ్యతరగతి పేద ప్రజలకు తీవ్రతర ఇబ్బందులు వస్తాయని ప్రజారోగ్యం రంగం నుంచి నాణ్యమైన వైద్యని ఒక హక్కుగా పొందే అవకాశాన్ని ప్రజలు కోల్పోతారని ప్రైవేట్ నియంతనం వల్ల వైద్య చికిత్సలు ఖరీదువుతాయని ప్రైవేటు వ్యక్తులు తమ పెట్టుబడిన రాబట్టుకోవడానికి రోగులపై అధిక భారాన్ని మోపుతారని వారు దోపిడికి గురవుతారని ఆరోగ్య విపత్తుల సమయంలో సామాజిక బాధ్యత నుంచి తప్పుకుంటారని గత కోవిడ్ సమయంలో ప్రవేటాస్పత్రులను మూసివేస్తే ప్రభుత్వాసుపత్రి మాత్రమే ఆ భారాన్ని మోసే అని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని అనుకోవడం అత్యంత దుర్మార్గమని మధు అన్నారు ఈ విధానం సామాజిక న్యాయం విద్యార్థుల హక్కులు ఉపాధి భద్రత వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతాయని ఆయన అన్నారు ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్యని మధు తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు దువా శేషుబాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నెంబర్ 590 ను జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మెడికల్ కాలేజీల పిపిపి విధానం వల్ల ప్రభుత్వ భూములు భవనాలు కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయని విమర్శించారు. దీనితో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య అందరిని ద్రాక్ష వలె మారడమే కాకుండా వైద్య విద్యలో పారదర్శకత లోపించే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం. సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవినీతి ప్రభుత్వంగా మారిందని ఆయన అన్నారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా మెడికల్ కళాశాలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 590ను తక్షణమే ఉపసంహరించుకోవాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు 107 108లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు అని ఏ దేశంలోనైనా విద్య వైద్యం ప్రభుత్వం చేతిలోనే ఉందని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్లో మాత్రం కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ను చంద్రబాబు సామాజిక వర్గానికి తాకట్టు పెట్టేందుకే ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన అన్నారు. జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ తీవ్రంగా దెబ్బతీస్తుందని, ఆనాడు జగన్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ తీసుకొస్తే నేడు వాటిని ప్రైవేటు వ్యక్తులుగా అప్పగించడం దారుణమని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చొల్లంగి వేణుగోపాల్, 93 కులాల ఐక్యవేదిక నాయకులు మాదిరెడ్డి గణేష్ బాబు, గాంధీనగర్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు పరస సురేష్ కుమార్, మాజీ మేయర్ ఎస్ ఎస్ శివ ప్రసన్న సాగర్, కుడా మాజీ చైర్ పర్సన్ చంద్రకళ దీప్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి రవికుమార్, ఐ ఎన్ టి యు సి ఆంధ్ర అండ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బొబ్బిలి శ్రీనివాసరావు, గాంధీ, కాకినాడ జిల్లా మార్క్సిస్ట్ మేధవులు చింతపల్లి సుబ్బారావు, పెద్దింశెట్టి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు పలివేల వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకా రామక ృష?, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోనాడ బిట్టు, ఏఐవైఎఫ్ నగర కన్వీనర్ నాని, జిజిహెచ్ రామయ్య, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.భవాని, గ్రంథాలయం జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి.సత్యనారాయణ, ప్రముఖ రొయ్యల వ్యాపారి కోమ్మర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన

### ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగర అభివ ృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, కాకినాడ నగర ప్రముఖుల సలహాలు సూచనలతో రాబోయే కాలంలో కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారము స్థానిక సరోవర్ పోర్టుకో హెూటల్ నందు నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందరరేగా కొండబాబు మాట్లాడుతూ ప్యారడైజ్ సిటీగా పిలవబడే కాకినాడ నగరాన్ని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరచడం జరుగుతుందని, కాకినాడ నగర అభివృద్ధిలో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గాలు భాగస్వామ్యమై సహకరించాలని, పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్ మరియు డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు మాజీ పార్లమెంట్ సభ్యులు చిట్టూరి రవీంద్ర, కాకినాడ సిపోర్ట్స్ సీఈవో మురళీధరన్, గట్టి సత్యనారాయణ, వైడి రామారావు, గ్రంధి నారాయణరావు, తదితరులు కాకినాడ నగర అభివ ృద్ధి ప్రామనలపై వారి సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వివి సత్యనారాయణ, డాక్టర్ వద్రెవు రవి, డాక్టర్ ఆనంద్, బాదం సుందర్రావు, గాదం మహేష్, ఇంజనీర్ రాజశేఖర్, చోడే అనిల్, నెక్కంటి శ్రీనివాస్, మల్లిపూడి వీరు, జవహర్ అలీ, బచ్చు శేఖర్, వక్కలంక రామకృష్ణ, చిట్ల కిరణ్, లోటస్ సత్యకుమార్, జి.మూర్తి, ఎస్ ఎమ్ వి చంద్రశేఖర్, బచ్చు శేఖర్, హెల్త్ ఆఫీసర్ ప ృథ్వి చరణ్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### వాహన చోదకులకు

# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సైబర్ క్రైమ్ పైన, ట్రాఫిక్ రూల్స్ & హెల్మెట్ వాడకం పైన, అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు కాకినాడ కల్పనా సెంటర్ లో వాహన దారులకు మరియు పాదాచారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్/ ధరించాలని ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా అందరు పాటించాలని మోటార్ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని, ట్రాఫిక్ రూల్స్ పైన సైబర్ నేరాలపైన అవగాహన కల్పించారు సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ డిజిటల్ అరెస్టు 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చదువుతో పాటు పిల్లలు ఆటపాటల్లో నైపుణ్యం సాధించాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జాలు శ్రీనివాస్ రావు సూచించారు. ఏ జి ఏమ్ షేక్ అలీషా, క్లస్టర్ ప్రిన్సిపాల్ నీరజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నారాయణ ప్రీమియర్ లీగ్ లో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. నారాయణ స్కూల్ కి చెందిన పలు పలు బ్రాంచీల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, కో- కో, రన్నింగ్ రేస్, వాలీబాల్, డార్జ్ బాల్ ఆటల్లో రాజమండ్రి నారాయణ విద్యార్థులు ఎంతో చురుకుగా ఆడి మంచి ప్రతిభ కనబరచి ముఖ్య అతిధుల చేతుల మీదుగా బంగారు, వెండి మెడల్స్, మెమెంటోస్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.డీ.లు రవికుమార్, మోహిని, సుస్మిత, ప్రిన్సిపాల్స్ శైలజ, సునీత, శేషుబాబు, నందకుమార్, నారాయణ స్పోర్ట్స్ ఆర్.పి. వినయ్, కో ఆర్డినేటర్స్ గోపినాయుడు, హరిత, మాధురి, సాఫ్ట్ స్కిల్ డిపార్ట్మెంట్ ఆర్.యస్.టి. రాధాకృష్ణ, ఏవోలు, అకాడమిక్ డీన్లు, వైస్ ప్రిన్సిపాల్స్, పిఇటీలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారం

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచీలు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో డిసెంబర్ 13వ తేదీన నిర్వహిస్తున్న నాలుగవ జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయసేవలు అందించేందుకు మొత్తం 46 బెంచీలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి తదితర న్యాయమూర్తులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, న్యాయం కోరుకునే ప్రతి ఒక్కరూ రాజీమార్గం వైపు మళ్లే విధంగా అవగాహన కలిగి ఉండాలని, రాజీ ద్వారా వేగవంతమైన, తక్కువ ఖర్చుతో న్యాయం లభిస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ సంవత్సరానికి చివరి నాలుగవ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడ్డదగ్గ సివిల్, క్రిమినల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితరాలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. వాహన ప్రమాద పరిహార కేసుల్లో చట్టబద్ధత ఉన్నపుడు, రెండు పక్షాలు అడ్వకేట్ల సమక్షంలో ముందుకు వస్తే సానుకూలంగా పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సంవత్సరంలో నిర్వహించిన గత మూడు జాతీయ లోక్ అదాలత్‌లలో మొత్తం 10,700 కేసులు




పరిష్కరించబడగా, రూ.100,99,11,504/- (అక్షరాల వంద కోట్ల తొంభై తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల నాలుగు రూపాయలు) నష్టపరిహారం లబ్ధిదారులకు చెల్లించామని తెలిపారు. నాలుగవ జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి మొత్తం 89 వేల కేసులు ఉండగా, సుమారు 69 వేల కేసులు రాజీ చేసుకునే అవకాశముండగా, ఇప్పటివరకు 18 వేల కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 సంవత్సరంలో నిర్వహించిన నాలుగు జాతీయ లోక్ అదాలత్‌లలో 2,131 సివిల్ కేసులు, 7,796 రాజీపడ్డదగ్గ క్రిమినల్ కేసులు, 696 ప్రీ-లిటిగేషన్ కేసులు కలిపి మొత్తం 10,623 కేసులు పరిష్కరించబడ్డాయని, వీటి ద్వారా రూ.162,35,24,590/- (అక్షరాల నూట అరవై రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఐదు వందల తొంభై రూపాయలు) మేర పరిహారం చెల్లించబడినట్లు తెలిపారు. డిసెంబర్ 13న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌కు 46 బెంచీలు ఏర్పాటు చేసినట్లు, గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు ట్రాఫిక్ చలానా కేసులు, అలాగే ఎక్సైజ్ విభాగానికి చెందిన డ్యూటీ పేయిడ్, నాన్-డ్యూటీ పేయిడ్ కేసులను కూడా రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌కు 18,035 కేసులను రాజీ పరిష్కారానికి గుర్తించడం జరిగిందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ పర్యవేక్షణలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించబడుతున్నాయని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించడం, ప్రజలకు తక్కువ ఖర్చుతో న్యాయం అందించడం, రాజీ ద్వారా చట్టపరమైన వివాదాలకు ముగింపు పలకడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాజీతో పరిష్కారమైన కేసులకు కోర్టు ఫీజు రీఫండ్ లభించడమే కాకుండా, ఆ తీర్పులు తుది తీర్పులుగా పరిగణించబడడం వల్ల ప్రజలకు విస్త ృత ప్రయోజనం కలుగుతుందని వివరించారు.

**నేడు అవార్డులు జారీ చేసిన కొన్ని కేసులు:**

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో 13.12.2025న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాద పరిహారానికి సంబంధించిన రాజీ ద్వారా పరిష్కరించిన కొన్ని కేసులు: ఇందులో పిడిజె కోర్టులో కేసు నం.56/2025కు సంబంధించి రూ.42 లక్షల పరిహారాన్ని ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించేందుకు అంగీకరించగా, పిటిషనర్ తరఫున న్యాయవాది జి.వెంకటేష్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా యు.వి.ఎస్.పి. అవదాని హాజరయ్యారు. అలాగే VIII అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో కేసు నం.58/2025కు సంబంధించి రూ.32 లక్షల పరిహారాన్ని చోళమండల్ ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించేందుకు ఒప్పుకోగా, ఈ కేసులో పిటిషనర్ న్యాయవాదిగా జి. వెంకటేష్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా పి.ఎల్.ఎన్. ప్రసాద్ వ్యవహరించారు. అదే విధంగా V అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో కేసు నం.180/2020లో ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.26 లక్షల పరిహారం చెల్లించేందుకు అంగీకరించగా, పిటిషనర్ తరఫున న్యాయవాది కె.వి.వి.ఎస్. రాంప్రసాద్, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సెల్‌గా సిహెచ్.వి. ప్రసాద్ హాజరై కేసు పరిష్కారానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా న్యాయ మూర్తి శ్రీమతి ఎం. మాధురి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి, విధులు నిర్వహిస్తున్న ఇతర న్యాయమూర్తులు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శోభనాద్రి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

---

దాడి చేసిన వారిని

# తక్షణమే అరెస్టు చెయ్యాలి

## మాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి.. - కందకం రోడ్డు మహిళలు ఆవేదన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజాప్రతినిధి అనుచరుడు నుంచి తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని కందకం రోడ్డుకు చెందిన మహిళలు పి.దేవి, జె.ఈశ్వరి, పి.దుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. డబ్బులు బాకీ అని చెప్పి తీసుకున్న లోన్ డబ్బును రికవరీ పేరుతో వచ్చి ఉద్దేశ పూర్వకంగా తమ కుటుంబం మీద దాడి చేశారని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులని చంపడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీని మీద పోలీస్ స్టేషన్ లో కూడా కంప్లైంట్ ఇచ్చామని, అయినా తమను బెదిరిస్తున్నారని, 30 మందితో ఇటీవల తమపై దాడి చేశారని వివరించారు. దీనికి సంబందించిన వీడియోలను మీడియా సమావేశంలో చూపించారు. ఈ విషయాన్ని పోలీసులకు కూడా ఫిర్యాదు ద్వారా చెప్పమని తెలిపారు. ఈ విషయాన్ని ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకుని రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ ని కలిసి చెప్పనున్నట్టు వారు అన్నారు. ఇటువంటి వ్యక్తులు నగరంలో సంచరించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజమండ్రిలో మెయిన్ రోడ్డులో ఫ్యాన్సీ షాపులు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై తక్షణం చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలి మీడియా సమావేశం ద్వారా పోలీసులు కు విజ్ఞప్తి చేసారు. ఇప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న నగరంలో మళ్లీ అలజడులు రేకెత్తిస్తున్నారని, ఇటీవల తమకు జరిగిన ఘటన చూస్తుంటే రౌడీయిజం, గంజాయి మూకలు, ఇళ్లపై దాడులు చేయించడాలు చూస్తుంటే మళ్లీ వాటిని ప్రోత్సహిస్తున్నట్టు ఉందని ఆరోపించారు.

---

వందేమాతరం గీతాలాపనతో

# గోదావరి తీరం మారు మోగింది..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి తీరం తెలుగు శతక పద్య ధారణతో వందేమాతరం గీతాలాపనతో మారు మోగింది. 1008 మంది విద్యార్థులతో గోదావరి గట్టు ఛాంబర్ భవనంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలుగు బాల శతక పద్య సహస్రాధికి గళ ధారణ, దశ సహస్ర వందేమాతర గీతాలాపన కార్యక్రమాలు జరిగాయి. మాత ృ భాష పరిరక్షణ సమితి పెరవలి, ఆంధ్ర కేసరి యువజన సమితి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థుల తెలుగు పద్యాల ఆలాపనతో సాగాయి. 40 పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు భారతమాత, తెలుగు తల్లి వేషధారణలతో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జంధ్యాల పాపాయి శాస్త్రి, కరుణశ్రీ కుమారుడు జంధ్యాల వెంకట రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తన తండ్రి గారు 80 ఏళ్ళు జీవిస్తే 80 తెలుగు సాహితీ గ్రంథాలను అందించారని తెలిపారు. ఎక్కువ శాతం తెలుగు బాల సాహిత్య గ్రంథాలనే తెలుగు జాతికి అందించిన ఘనత కరుణశ్రీ దే అన్నారు. శాసన మండలి సభ్యులు సోమ వీర్రాజు మాట్లాడుతూ 150 ఏళ్ళ వందేమాతరం గీతం, పూర్తి గీతాన్ని వెయ్యి సార్లు ఆలపించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. తెలుగు భాష ఖ్యాతిని పెంపొందించడం కూడా చాలా అవసరం అని తెలిపారు. తెలుగుజాతి ప్రతిష్టను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా వ్యవహరించిన నాగభూషణంను సోము సత్కరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమం నగర ప్రముఖులు తోట సుబ్బారావు, పంతం కొండలరావు వర్తక ప్రముఖులు ఇయ్యపు మురళీధర్, లక్కోజు వీరభద్రరావు, లు అతిధులు గా పాల్గొన్నారు. ఆంధ్ర కేసరి యువజన సమితి ప్రతినిధులు మాదిరాజు శ్రీనివాస్, దేశిరెడ్డి బలరామ నాయుడు విద్యార్థులకు వివిధ సౌకర్యాలు అందజేశారు తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్ శ్రీపాద సీతా మహాలక్ష్మి తెలుగు శతక పద్య విశిష్టతను వివరించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి కుమారుడు వెంకటరమణకు, నిర్వాహకులు భూషణమ్ ఈ సందర్భంగా సత్కారం చేశారు.



---

# ప్రైవేట్ అర్చకులకు గౌరవ వేతనం ఇచ్చేలా చూడాలి

## బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పథకాలు అమలు చేయాలి - మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించిన డైరెక్టర్ తేజోమూర్తుల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి వెలగపూడి సచివాలయంలో శుక్రవారం బీసి,వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సమావేశం జరిగింది.గతంలో 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ ఏ విధంగా దిగ్విజయంగా నడిచిందో, అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ముందుకు నడిచేలా, బ్రాహ్మణ కార్పొరేషన్ కు భారీగా నిధులు మంజూరు చేయాలని కోరారు. 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్ లో (వేదవ్యాస గాయత్రి, భారతి, వశిష',చాణిక్య, కశ్యప,కళ్యాణమస్తు,గరుడ) ఉన్న పథకాలను కూడా తక్షణం అమలు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలియ చేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ బ్రాహ్మణ భవనాలకు,అపర ఖర్మల భవనాలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి, భవన నిర్మాణాలకు కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రైవేట్ అర్చకుడు, పురోహితులకు అర్హతను బట్టి ప్రతి నెలకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇచ్చేలా చూడాలని, దేవాలయాల్లో అర్చకులు పైన సిబ్బంది పైన, బ్రాహ్మణులపైన, పురోహితులపై అసభ్య పదజాలం వాడినా, దాడులకు ప్రయత్నించిన కఠినమైన అట్రాసిటీ చట్టాలు తీసుకుని రావాలని మంత్రి సవిత ద ృష్టికి తెచ్చారు. తాము చెప్పిన విషయాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్తానని సవిత భరోసా ఇచ్చారని తేజోమూర్తుల వెల్లడించారు.

---

# పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ

## విక్టరీ వెంకటేష్ అందరి అభిమాన హీరో



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా శనివారం శ్యామలా థియేటర్లో ఘనంగా నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ బాబు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు బి.వి.హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిధులుగాహాజరైన మాజీ కార్పొరేటర్ బట్లంకి ప్రకాష్, స్థానిక 21 వ వార్డు టీడీపీ ఇన్చార్జి,రాజమండ్రి నగర టీఎన్టీయూసి అధ్యక్షుడు నల్లం శ్రీను,సురేష్ మూవీస్ మేనేజర్ జె.లక్ష్మణ్ రావు, సురేష్ మూవీస్ అసిస్టెంట్ మేనేజర్ సత్యరంగయ్య,శ్యామలా థియేటర్ మేనేజర్ పి.చిట్టిబాబు చేతుల మీదుగా కేక్ కట్, చేయించారు.అనంతరం పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. అలాగే శ్యామలా థియేటర్ స్టాఫ్ కు స్వీటు బాక్సులు, పండ్లు అందచేశారు. విక్టరీ వెంకటేష్ నటించిన చిత్రాలు,కలెక్షన్ల వివరాలతో అభిమా నులు ముద్రించిన పుస్తకాన్ని అతిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా బట్లంకి ప్రకాష్ మాట్లాడుతూ విక్టరీ వెంకటేష్ బాబు అభిమా నులు చాలా మంచివారని, వారు వివాదాలకు దూరంగా ఉండి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని కొనియాడారు. వెంకటేష్ కుటుంబ చిత్రాల హీరో అని, ఆయన సినిమాలు అందరికీ నచ్చుతాయని అందుకనే ఘన విజయం సాధిస్తాయని పేర్కొన్నారు.తమ అభిమాన హీరో ఆలోచనలకు అనుగుణం ఆయన ఫ్యాన్స్ కూడా ఒక పద్దతిగా ఉంటూ మంచి కార్యక్రమాలు చేస్తుంటారని అభినందించారు. హీరో వెంకటేష్ బాబు పుట్టిన రోజు వేడుకలకు తమను ఆహ్వానించడం సంతోషమని బట్లంకి ప్రకాష్ చెప్పారు.పుట్టినరోజు వేడుకల్లో ఫ్యాన్స్ కె.జగదీష్ (చెర్రీ),ఎన్..కొండబాబు, పి.రఘు, టి.లక్ష్మీరాజ్, ఎం.దేవీ శివప్రసాద్, రామ్ కుమార్, పి.రాము, అంకు ప్రసాద్, పల్సర్ ప్రసాద్, రాయుడు పవన్, పోసిన పండు, ఆటో రాజు, నాగు పాత్రో, రాజు, పాపారావు రాజగోపాల్, టి.గణపతి, ఎన్.రాము, కోర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులను అభినందించిన గోరంట్ల రామ్ కిరణ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గం రాజవోలు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవంబర్ 21,22,23 కృష్ణజిల్లా నూజివీడులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో మరియు 24,25,26 తేదీలలో చిత్తూరులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాస్కెట్ బాల్ పోటీలకు మరియు క ృష్ణా? జిల్లా విజయవాడ 26,27,28లో జరిగిన అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలలో 5గురు రాష్ట్రస్థాయి కీ సెలెక్ట్ అయ్యారు వి.నళిని, ఎన్ ఉమా,ఏం చాందిని, కే స్నేహ,కే సుగంధ పోటీలలో గెలుపొందిన సందర్భంలో భాగంగా నేడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డా.రవి రామ్ కిరణ్ గోరంట్ల కలవడం జరిగింది. విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి రాష్ట్రానికి భారత జాతికి మంచి గుర్తింపు తీసుకురావాలని అభినందనలు తెలియజేసారు.

---

డిసెంబర్ 15న జిల్లాలో

# 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## కలెక్టర్ కీర్తిచేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 15 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం" కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, వికలాంగులకు అనుకూల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

---

భవానీలకు విడుముళ్ల సామాగ్రిని

# అందించిన పిక్కి నాగేంద్ర

## - పిక్కిను సత్కరించిన లక్కోజు సాయి సూర్య



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిడదవోలు పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో భవానీ భక్తులకు విడుముళ్ల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని నిడదవోలు టౌన్ సెక్రటరీ లక్కోజు సాయి సూర్య తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్రను ప్రత్యేకంగా పిలిచి, సన్మానం చేసి,ఆయన చేతుల మీదుగా 50 మంది భవానీలకు విడుముళ్ల సామాగ్రిని పంపిణీ చేయించామని చెప్పారు. ఆయన హాజరుతో కార్యక్రమం మరింత ఘనంగా, విజయవంతంగా జరిగిందని సాయి సూర్య పేర్కొన్నారు. నిడదవోలు టౌన్ అధ్యక్షులు మోర్త ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిడదవోలు బిజెపి టౌన్ సెక్రటరీలకు సూర్య సాయి ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అమ్మవారి దర్శనానికి వెళ్లే భవానీ భక్తులకు సేవ చేయడం తమకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గురు భవాని ఖండవల్లి సురేష్, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి బోర్డు మెంబర్ రవికుమార్, నిడదవోలు జనసేన కార్యకర్త విజయకుమార్, ఆక్యుపంక్చర్ డాక్టర్ చిరంజీవి, లక్కోజు నాగేశ్వరరావుతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఉస్తాద్ 'దేఖ్లేంగే సాలా'..

## పవన్ స్టైలిష్ స్టెప్పులు అదుర్స్..

వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు సినిమా రానుండగా.. మేకర్స్ తాజాగా మ్యూజిక్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టారు. మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ దేఖ్లేంగే సాలా లిరికల్ వీడియోను శనివారం సాయంత్రం రిలీజ్ చేశారు. టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్. బ్లాక్ బస్టర్ హిట్ గబ్బర్ సింగ్ తర్వాత మరోసారి వారి కాంబో రిపీట్ అవుతుండడంతో.. ఆడియన్స్ తో పాటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈసారి కూడా హిట్ పక్కా అని అంచనా వేస్తున్నారు అయితే ఇప్పటికే ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ పూర్తి అవ్వగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు సినిమా రానుండగా.. మేకర్స్ తాజాగా మ్యూజిక్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టారు. మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ దేఖ్లేంగే సాలా లిరికల్ వీడియోను శనివారం సాయంత్రం రిలీజ్ చేశారు. రాజమండ్రిలోని ఆదిత్య యూనివర్సిటీ లో జరిగిన సాంగ్ లాంచ్ ఈవెంట్ లో పాట విడుదల చేయగా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. "రంపంపం రంపంపం.. స్టెప్పేస్తే భూకంపం.." అంటూ సాగుతున్న దేఖ్లేంగే సాలా సాంగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. క్యాచీ ట్యూన్, పెప్పీ బీట్ తో పాట ఓ రేంజ్ లో అందరినీ మెప్పిస్తోంది. ప్రముఖ రచయిత భాస్కర భట్ల లిరిక్స్ అందించిన పాటను రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. ఎప్పటిలానే తన టాలెంట్ ను మళ్లీ చూపించారు. స్టార్ సింగర్ విశాల్ దద్లానీ.. తన గాత్రంతో ప్రాణం పోశారు. ముఖ్యంగా పవర్ స్టార్ తో దినేష్ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు వేయించారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఎందుకంటే.. లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ డ్యాన్స్ దేఖ్లేంగే సాలా సాంగ్‌లో చూడొచ్చు. చాలా రోజుల తర్వాత ఆయన డ్యాన్స్ చేయడం కొత్తగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఆయన వేసిన స్టైలిష్ స్టెప్పులు అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. పవన్ కళ్యాణ్ తో యంగ్ బ్యూటీ శ్రీలీల హుషారుగా ఆడిపాడింది. తనదైన శైలిలో ఆమె కూడా మెప్పిస్తుందనే చెప్పాలి. అయితే దేఖ్లేంగే సాలా సాంగ్ సెటప్, విజువలైజేషన్ కూడా బాగుంది. ఓవరాల్ గా ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ సింగిల్ అందరినీ ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. ఇక సినిమా విషయానికొస్తే.. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి గ్రాండ్ గా రూపొందిస్తున్నారు. మరి ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.

సినీ వాయిస్ CINEMA

### ఉదయించే సూర్యుడి కిరణాలతో

# పోటీ పడుతున్న బ్యూటీ!



తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అసలే ఆషిక రంగనాథ్ కి అభిమానులు చాలా ఎక్కువ. అలాంటి ఈమె. అభిమానులను అలరించడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ గ్లామర్‌తో కట్టిపడేస్తున్నారు నేటితరం హీరోయిన్స్. ముఖ్యంగా ఈ జనరేషన్ వారే కాదు ముందు జనరేషన్ హీరోయిన్స్ కూడా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి తెగ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే అకేషన్ ఉన్నా.. లేకపోయినా అందంగా ముస్తాబయి ఆ ఫోటోలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఫాలోవర్స్ పెరగడం అంటే ఆదాయం కూడా పెరిగినట్టే.. కొంతమంది ఇదే సోషల్ మీడియా వేదికగా కొన్ని బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ వాటి ద్వారా కూడా ఆదాయాన్ని పెంపొందించుకుంటున్నారు. ఇదిలా ఉండగా తాజాగా ఒక హీరోయిన్ ఉదయాన్నే సూర్యుడి కిరణాలు తాకుతున్న వేళ తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుంది. ఇక తాజాగా ఈ ముద్దుగుమ్మ భిన్న విభిన్నమైన ఫోజులిస్తూ ఫోటోషూట్ నిర్వహించింది. ఆమె ఎవరో కాదు ఆషిక రంగనాథ్. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అసలే ఆషిక రంగనాథ్ కి అభిమానులు చాలా ఎక్కువ. అలాంటి ఈమె. ఇప్పుడు సూర్యుడితో పోటీ పడుతూ తన అందాన్ని మరింత గ్లోయింగ్ గా మార్చుకుంది. ప్రస్తుతం ఆషికా రంగనాథ్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి.

క్రీడా వాయిస్



భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు తరఫున ఆడుతున్న ఈ యువ సంచలనం.. ఇప్పుడు ఏకంగా టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ తొమ్మిదేళ్ల నాటి ఓ అరుదైన రికార్డును బద్దలు కొట్టేందుకు చేరువలో ఉన్నాడు.

# చరిత్ర సృష్టించేందుకు కేవలం అడుగు దూరం..

### అభిషేక్ శర్మ కింగ్ కోహ్లీని బీట్ చేస్తాడా..?

భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు తరఫున ఆడుతున్న ఈ యువ సంచలనం.. ఇప్పుడు ఏకంగా టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ తొమ్మిదేళ్ల నాటి ఓ అరుదైన రికార్డును బద్దలు కొట్టేందుకు చేరువలో ఉన్నాడు. ఈ సిరీస్‌లోని మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అదుతే ప్రదర్శన చేస్తే, ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర స ృష్టించే అవకాశం అభిషేక్ ముందుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌లో ఆడుతున్న అభిషేక్ శర్మకు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలు దక్కినా, వాటిని పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. రెండు మ్యాచ్‌ల్లోనూ 17 పరుగుల చొప్పున మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో జట్టుకు ఆశించిన శుభారంభం దక్కలేదు. అయినప్పటికీ, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అతడు అదరగొడితే, విరాట్ కోహ్లీ 2016లో నెలకొల్పిన ఓ భారీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది.భారత మాజీ సారథి విరాట్ కోహ్లీ 2016 క్యాలెండర్ సంవత్సరంలో అదుతే ఫామ్‌తో చెలరేగిపోయాడు. ఆ ఏడాది మొత్తం 31 టీ20 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 1,614 పరుగులు సాధించి.. ఒక సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత ఆటగాడిగా అప్పటికే రికార్డు స ృష్టించాడు. ఈ రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది. తాజా క్యాలెండర్ సంవత్సరం (2025)లో అభిషేక్ శర్మ అదుతేమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇప్పటివరకు 39 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ యువ ఓపెనర్ 1,533 పరుగులు సాధించాడు. ఇప్పటికే అతడు 2022లో సూర్యకుమార్ యాదవ్ (1503 పరుగులు) నెలకొల్పిన రికార్డును అధిగమించాడు. ఇప్పుడు అభిషేక్ ద ృష్టి మొత్తం విరాట్ కోహ్లీ రికార్డు మీదే ఉంది. కోహ్లీ రికార్డును అధిగమించాలంటే అభిషేక్ శర్మకు ఇంకా కేవలం 82 పరుగులు మాత్రమే అవసరం. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు ఉండగా, ఈ యువ బ్యాటర్ ఈ రికార్డును ఖచ్చితంగా బద్దలు కొట్టగలడని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరగనుంది. ధర్మశాల మైదానంలో బౌండరీలు చిన్నగా ఉండటం, అలాగే తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు కూడా 187గా ఉండటం వల్ల బ్యాటర్లకు ఈ పిచ్ బాగా అనుకూలిస్తుంది. కాబట్టి, అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో మంచి స్కోరు చేసి రికార్డుకు చేరువయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ సిరీస్‌కు కీలక మలుపుగా మారనుంది. అలాగే అభిషేక్ రికార్డుపై కూడా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒక సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారతీయ బ్యాటర్లు

విరాట్ కోహ్లీ-1614 పరుగులు (2016), అభిషేక్ శర్మ-1533 పరుగులు (2025), సూర్యకుమార్ యాదవ్ -1503 పరుగులు (2022).

# మ్యాచ్ లు పుట్టెడు..లీగ్ బారెడు..

ఐపీఎల్ పై అక్రమ్ అక్కసు ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్థాయి చాలా పెద్దది. ఇక్కడ అడ్వర్టయిజ్ మెంట్ స్పాన్సర్ షిప్ లు, ఆటగాళ్ల వేలం విలువ పాకిస్థాన్ సూపర్ లీగ్ తో పోలిస్తే అనేక రెట్లు అధికం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్).. భారత క్రికెట్ ప్రయాణాన్నే కాదు.. ప్రపంచ క్రికెట్ గతినీ మార్చిన లీగ్..! స్టాండర్డ్స్ కు స్టాండర్డ్స్.. అట్రాక్షన్ కు అట్రాక్షన్.. డబ్బుకు డబ్బు..! దీంతోనే మిగతా దేశాల వారికి కుళ్లు పుడుతోంది. రూ.లక్ష కోట్ల విలువకు చేరిన మన లీగ్ ను చూస్తే వారికి కడుపు మండుతోంది.. ఇక మన ఐపీఎల్ కు పోటీగా పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) అంటూ లీగ్ ను మొదలుపెట్టిన పాకిస్థాన్ సాదాసీదా లీగ్ తో సరిపెట్టుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశ మాజీలు, కెరీర్ కొనసాగిస్తున్న క్రికెటర్లు కూడా అక్కసు వెళ్లగక్కుతుంటారు. అందరూ అంటే అనుకోవచ్చు గానీ.. పాకిస్థాన్ దిగ్గజ బౌలర్, మంచి వ్యక్తిగా పేరున్న వసీం అక్రమ్ కూడా తాజాగా ఇదే విధంగా మాట్లాడడం విస్తుగొలుపుతోంది. భారతీయులతో పాటు క్రికెట్ అభిమానుల ఆగ్రహానికి దారితీశాయి. ప్రస్తుతం అక్రమ్ వ్యాఖ్యలపై సోషల్ మీడయాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. పైగా అతడు ఈ మాటలన్నది కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రమోషన్ కార్యక్రమంలో కావడంతో ఇదేం పద్ధతి అంటూ విమర్శలు వస్తున్నాయి.

### ఇదేం తీరు?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ స్థాయి చాలా పెద్దది. ఇక్కడ అడ్వర్టయిజ్ మెంట్ స్పాన్సర్ షిప్ లు, ఆటగాళ్ల వేలం విలువ పాకిస్థాన్ సూపర్ లీగ్ తో పోలిస్తే అనేక రెట్లు అధికం. ఒక్కమాటలో చెప్పాలంటే ఐపీఎల్ లో అమ్ముడవని కొందరు ఆటగాళ్లు పీఎస్-ఎల్‌కు వెళ్తారు. కానీ, అక్రమ్.. ఐపీఎల్ ను పీఎస్ఎల్ ను పోలుస్తూ వ్యాఖ్యలు చేశాడు. పీఎస్ఎల్ షెడ్యూల్ 34-40 రోజులు మాత్రమేనని, దీంతో లీగ్ యాక్టివ్ గా ఉంటుందని.. అభిమానుల నుంచి కూడా మంచి స్పందన వస్తుందని విశ్లేషించాడు. ఇదే సమయంలో సుదీర్ఘ లీగ్ లు ఆటగాళ్లు, సహాయ సిబ్బందిని అలసి పోయేలా చేస్తాయని వ్యాఖ్యానించాడు.



విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com